నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
ఆదివారం అక్టోబర్ 27, 2024

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

ఎస్ఈపై ఎమ్మెల్యే రేవూరి ఆగ్రహం

నవతెలంగాణ-గీసుకొండ

ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మండిపడ్డారు. వరంగల్ మహా నగర పరిధిలోని 15 16 17వ డివిజన్లో పలు సమస్యలపై అధికారులతో రేవూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని సూచించారు. ఎక్కడైనా మత్తు పదార్థాల జాడ కనబడితే పోలీసులకి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి పేర్లు



జాప్యంగా ఉంచబడతాయని అన్నారు. డివిజన్ పరిధిలో గ్రంథాలయం ఏర్పాటుకు దాతలను చూసుకొని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నాలుగు ఐదు నెలల నుండి మురికి కాలువలు,గత మూడు సంవత్సరాల నుండి త్రాగునీరు అందించే వాటర్ ట్యాంక్ ని శుభ్రం చేయకుండా చోద్యం చూస్తున్న ఎస్ఈని మందలించారు. వెంటనే వాటర్ ట్యాంక్‌ని క్లీన్ చేసి, ప్రతి మూడు నెలలకు ఒకసారి ట్యాంక్ క్లీన్ చేయాలని, ట్యాంక్‌పై సమాచార బోర్డు ఏర్పాటు చెయ్యాలని సూచించారు. ప్రజల సమస్యలపై అధికారులు శ్రద్ధతో పని చేయాలని అన్నారు. ప్రాధాన్యత క్రమంగా ఒకొక్క సమస్యను పరిష్కరిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుడు సుధారాణి,మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే,ఎమ్మార్వో రియాజోద్దీన్,అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఆస్పత్రులు సీజ్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

నవతెలంగాణ-వరంగల్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకట రమణ, తన సిబ్బందితో కలిసి శివనగర్‌లోని హెల్త్ లైన్ డయాగ్నొస్టిక్ సెంటర్, ఫోర్ట్ వరంగల్‌లో ఆర్ఎంపీ క్లినిక్‌ను తనిఖీ చేసి సీజ్ చేశారు. అర్హత లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్నందుకు వీరిపైన చట్టప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్స్, క్లినిక్‌లు, పాలిక్లినిక్‌లు నడిపే వారు తప్పనిసరిగా నియమని బంధనలు పాటించాలని అన్నారు. జిల్లాలో అన్ని క్లినిక్‌లు, పాలిక్లి నిక్‌లు, ల్యాబ్‌లు



హాస్పిటల్స్, వెల్నెస్ సెంటర్లు, ఫిజియోథెరపీ సెంటర్లు, కంటి దావఖానాలు, క్లినిక్‌లు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఆయుర్వేద, యునాని, హెూమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని దావకానలు క్లినిక్‌లు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ వేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఆర్ఎంపీలు పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకూడదని, కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. ఇంజెక్షన్లు, సెలైన్‌లు పెట్టరాదని, అల్లోపతీ వైద్యం చేయరాదని, వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని ఆయన తెలిపారు. విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా ఎఫ్ఎంజీఈ టెస్టులో ఉత్తీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే హాస్పిటల్స్‌లో వైద్యం చేయాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఎంటీపీరిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబంధనలకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షంలో అబార్షన్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో తనిఖీ బృందాలు నిరంతరం క్లినిక్‌లు, ఆస్పత్రులు, తనిఖీ చేస్తుంటాయని, తనిఖీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబంధించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరాలను, ధరల పట్టికలు చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, ఎస్ఓ విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా పరికి మధూకర్

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండలంలోని ఉప్పరపల్లి సీపీఐ(ఎం)గ్రామ కార్యదర్శిగా పరికి మధుకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సీపీఐ(ఎం) మహాసబభ మండల కార్యదర్శి నమిండ్ల స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో మధుకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. అనంతరం మధుకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా బొడిగె సమ్మయ్య

నవతెలంగాణ-నల్లబెల్లి

సీపీఐ(ఎం) నల్లబెల్లి గ్రామ కార్యదర్శిగా బొడిగె సమ్మయ్యను జిల్లా నాయకులు సమ్మయ్య ఆధ్వర్యంలో గ్రామ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సమ్మయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో నూతన కార్యదర్శి ఎన్నిక నిర్వ హించాలని సూచించారు. దేశంలో అనేక రకాల సమస్యలు ఉన్న ప్పటికీ బిజెపి ప్రభుత్వం సమస్యలు పరిష్క రించకుండా మూఢ



నమ్మకాలను బలోపేతం చేయడానికి ప్రయత్నం చేస్తుందని, రాబోయే కాలంలో అనేక రకాల ఘర్షణలకు అవకాశం ఇచ్చేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని కోరారు. బొడిగె సమ్మయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ కార్యదర్శి బాధ్యతను అప్పగించిన కమిటీ సభ్యులకు, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామంలో పార్టీని బలోపేతం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మనోహర్, క్రాంతికుమార్, నారాయణస్వామి, సారయ్య, రవి, మనోహర్, వీరాచారి పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలపై వివక్షత లేకుండా చూడాలి

బాల కార్మిక నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

వ్యవసాయ కూలీలకు వివక్షత లేకుండా సమానత్వంగా పని చేయాలని అనుముల శ్రీనివాస్ అన్నారు. శనివారం పర్వతగిరి క్షేత్ర కార్యాలయంలో పి.యు మేనేజర్ చింతం హిమవర్షిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ హెచ్ అండ్ ఎం ప్రాజెక్టులో భాగంగా రైతుల ప్రాజెక్టు అమలు చేస్తున్న టీసీఐ,హెచ్ఎం రైతులతో కాకుండా వ్యవ



సాయ అనుబంధ రంగాలైన వ్యవసాయ కూలీలు పని ప్రదేశంలో మర్యాద గౌరవ ప్రదమైన విషయాలలో కలిగి ఉండాలని ఎలాంటి వివక్షత లేకుండా చూడాలని, సమానమైన పనికి సమాన వేతనం అందించాలని అన్నారు. పి.యు స్థాయిలో నూతనంగా జెండర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షులుగా ఎం. బానమ్మ ఉపాధ్యక్షులుగా వి.స్రవంతి కార్యదర్శులు పి.శంకర్ ముఖ్య సలహాదారులుగా డిప్యూటీ తహసిల్దార్ హారతినిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఎస్సై ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం బాల కార్మిక నిర్మూలిద్దాం అని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్ రావు, పాలకవర్గ సభ్యులు రాధిక ప్రాజెక్ట్ ఎం.ఐ.ఎస్ కో-ఆర్డినేటర్ అక్కల రమేష్, ప్రాజెక్ట్ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు మరియు ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారిణి అభినందించిన ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-నల్లబెల్లి

హనుమకొండలో నిర్వహించిన బాలికల కబడ్డీ అండర్-19లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచిన మట్టిలో మాణిక్యం, గిరిజన క్రీడాకారిణి నాగస్వాతిని శనివారం మండలంలోని మూడుచెక్కలపల్లి గిరిజన బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. కబడ్డీలో ప్రతిభ కనబరిచి మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు దేవీలాల్ అన్నారు. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతినాయక్, ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్, వార్డెన్ వీరమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాత్‌రూముల్లో సీసీ కెమెరాలు

ఓ ఇంజనీరింగ్ కాలేజీలో...
ఆలస్యంగా వెలుగులోకి..
మహిళా సిబ్బందిని
ట్రాప్ చేసేందుకేనా..
ఆందోళనలో విద్యార్థినీలు
పట్టించుకోని యాజమాన్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ నగరంలోని ఓ ప్రముఖ ఇంజనీరింగ్ గర్ల్స్ క్యాంపస్‌లో చోటుచేసుకున్న ఓ ఘటన ఆలస్యం వెలుగు చూసింది. దీంతో కళాశాలలోని విద్యార్థినీలు, మహిళా సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. వరంగల్ నగరంలో ప్రత్యేక గుర్తింపు పొందిన విద్యాసంస్థలో ఇలా చోటు చేసుకోవడం చర్చ నీయాంశంగా మారింది. వరంగల్ నగరంలోని ఓ ఇంజనీరింగ్ గర్ల్స్ కళాశాలలో వేలాదిమంది అమ్మాయిలు ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్నారు. వీరు వరంగల్ నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విద్యను అభ్యసిస్తున్నారు. కళాశాలలో హాస్టల్లో వేలాదిమంది



ఉంటూ ఇంజనీరింగ్ కావాలని పట్టుదలతో చదువుకుంటున్నారు.

సీసీ కెమెరాల కలకలం ...

కళాశాలలో భద్రత చర్యల కోసం ఉపయోగించాల్సిన సీసీ కెమెరాలను కళాశాల సిబ్బంది వక్రమార్గంలో ఉపయోగించడం ఆగ్రహం వ్యక్తం అవుతోంది. కళాశాలలో కొంతమంది అమ్మాయిలు మహిళ స్టాఫ్ ను లక్ష్యంగా చేసుకొని బాత్రూంలలో సీసీ కెమెరాలు దొంగచాటుగా పెట్టడం కలకలం రేపుతోంది. అందుకు సంబంధించిన వీడియో బయటకు రావడంతో ఇది ఇంటి దొంగల పనేనని విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఇలాంటి పనికి పూనుకోవడం వెనుక వక్రబుద్ధి ఉందని విషయం స్పష్టమవుతోంది.

యాజమాన్యం ఏం చేస్తోంది..?

వరంగల్ నగరంలో మంచి పేరు కలిగిన విద్యాసంస్థ. సదరు విద్యాసంస్థ ట్యూటోరియల్ నుంచి మొదలుకొని ప్రైమరీ, హై స్కూల్, జూనియర్ కళాశాలతో పాటు ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు యూనివర్సిటీ కూడా నగరంలో ఉంది. విద్యా సంస్థను నమ్ముకున్న తల్లిదండ్రులు విద్యతో పాటు భద్రత ఉంటుందని నమ్మకంతో ఖర్చుకు వెనుకా డకుండా ఆ సంస్థలో చేర్పిస్తున్నారు. ప్రధానంగా అమ్మాయిల విషయంలో భద్రత ఉంటుందని భావిస్తున్నారు. కానీ ప్రస్తుతం గర్ల్స్ క్యాంపస్‌లోని బాత్రూంలలో సీసీ కెమెరాలు బిగించిన విషయం బయటకు రావడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా సదరు విద్యాసంస్థ యాజమాన్యం ఏం చేస్తోందని ప్రశ్నలు వస్తున్నాయి. ఇది ఏమైనా జరిగిన ఘటనపై బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సాంఘిక సంక్షేమంలో ఫీజు రీఎంబర్స్‌మెంట్ పెండింగ్

బలవంతంగా యాజమాన్యాల వసూలు
నష్టపోతున్న విద్యార్థులు
సర్టిఫికెట్ల కోసం తప్పని చెల్లింపులు
యాజమాన్యం నుండి లేఖ తీసుకోవాలి..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సాంఘిక సంక్షేమ శాఖ హన్మకొండ జిల్లాలో యేటా సగటున రూ.15 కోట్ల మేరకు ఎస్సీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించాల్సి వుంటుంది. గత మూడేళ్లుగా ఈ నిధుల విడుదలలో గత ప్రభుత్వం తీవ్రంగా జాప్యం చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఏడాదిగా విడుదల చేయలేదు. ఇదిలావుంటే కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని కాలేజీల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వలేదు. ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని పేచీ పెట్టడంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. దీంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని, బలవంతంగా ఫీజులు వసూలు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన మాత్రం అమలు కావడం లేదు. కాలేజీ యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇవ్వడం ఆనవాయితీగా మారింది. ఇలా విద్యార్థులు ఉన్నత విద్యలో సీట్లు పొంది సర్టిఫికెట్లు ఇవ్వకపోతే సీట్లు పోయే పరిస్థితి వుండడంతో విద్యార్థులు తప్పనిసరి స్థితిలో ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. అయితే సాంఘిక సంక్షేమ శాఖాధికారులతో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే సర్టిఫికెట్ల కోసం ఫీజులు చెల్లించే క్రమంలో విద్యార్థులు యాజమాన్యం నుండి లేఖ రాయించుకోవాలనంటున్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగానే మేం చెల్లించిన నిధులను ఇవ్వాలని యాజమాన్యం నుండి లేఖ పొందాలని చెబుతున్నారు. ఈ విషయంలో విద్యార్థులకు గాని, విద్యార్థి సంఘాలకు గాని అవగాహన లేకపోవడం గమనార్హం. హన్మకొండ



జిల్లానే ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా ఎడ్యుకేషన్ హబ్‌గా వుంది. 2021-22 నుండి ఇప్పటి వరకు కోట్లాది రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ విద్యార్థులకు విడుదల చేయాల్సిన ఉపకార వేతనాలు, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాల్సి వుండగా, నేటికీ విడుదల చేయలేదు. తాజాగా నిధులు వచ్చాయని బిల్లులు చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది రూ.12.48 కోట్ల నిధులు ఉపకార వేతనాల కోసం విడుదల కావాల్సి వుంది. 2021-22లో జిల్లాలో ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి రూ.1.66 కోట్ల నిధులను విడుదల చేయాల్సి వుంది. ఈ నిధులను 2024 అక్టోబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఇతర కోర్సులకు సంబంధించి 2024లో రూ.2.85 కోట్లు విడుదల కావాల్సి వుంది. అదేవిధంగా ఫీజు రీఎంబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసిస్తున్న ఎస్సీ విద్యార్థులకు రూ.4.40 కోట్లు విడుదల కావాల్సి వుంది. ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి రూ.3.57 కోట్ల నిధులు విడుదల చేయాల్సి వుంది. ప్రతి మూడు లేదా నాలుగు నెలలకు ఈ నిధులను విడుదల చేయాల్సి వుండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏండ్లకేండ్లు ఈ నిధులను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

యాజమాన్యాలకే లబ్ధి

సర్టిఫికెట్ల కోసం సొంతంగా డబ్బులు చెల్లించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను యాజమాన్యాలకు విడుదల చేశాక సంబంధిత విద్యార్థులకు చెల్లించిన మొత్తం డబ్బు తిరిగి చెల్లించాల్సి వున్నా యాజమాన్యాలు అలా చేయకపోవడం గమనార్హం. దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతుండగా, కాలేజీ యాజమాన్యాలు లబ్ధి పొందుతున్నాయి. ఈ విషయంలో సాంఘిక సంక్షేమ శాఖాధికారులు కాలేజీ యాజమాన్యాలకు నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుంది.

యాజమాన్యంతో లేఖ తీసుకోవాలి..

ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల కాని పక్షంలో విద్యార్థులు తదుపరి ఉన్నత విద్య నిమిత్తం సర్టిఫికెట్ల కోసం విధిలేని పరిస్థితిలో సొంత డబ్బులు చెల్లిస్తే యాజమాన్యం నుండి ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం విడుదల చేయగానే మా డబ్బులు మాకు చెల్లించాలని ఒక లేఖ రాయించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖాధికారులు చెబుతున్నారు. దీనిపై విద్యార్థులకు ఇప్పటి వరకు ఎవరికీ అవగాహన లేకపోవడం గమనార్హం.

నిధులను సకాలంలో విడుదల చేయాలి

ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. గత మూడేళ్లుగా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. దీంతో సర్టిఫికెట్లను అడిగిన విద్యార్థుల నుండి యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాలకు బలవంతంగా ఫీజులు వసూలు చేయొద్దని, సర్టిఫికెట్లు విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించినా, యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలను భేఖాతర్ చేస్తున్నాయి. ఇప్పటికైనా విద్యార్థులపై బలవంతపు వసూళ్లకు పాల్పడకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

మంద శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి, హన్మకొండ)

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో శనివారం వర్ధ న్నపేట పట్టణంలో ప్రభు త్వ జూనియర్ కళాశాల నుండి తహసిల్దార్ కార్యా లయం వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు.



ఈ సందర్భంగా విద్యరంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ విజయ్ సాగర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8,125 వేల కోట్ల రూపాయల దాకా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు ఆరేండ్లుగా పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు కాలేజీలు నడపలేమని, బంద్‌లు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు.ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిమ్మకు నీరెత్తనట్లుగా విద్యరంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో అక్షయ, అజీర, అఖిల, ఐశ్వర్య, సుస్మిత, రాజు, సాగర్, తనీష్, సంతోష్, చందు, రామ్‌చరణ్, రత్నాకర్, నాగరాజు, అనుదీప్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ఏటూరునాగారం

క్యాబినెట్‌లో సీఎం గ్రీన్ సిగ్నల్

మంత్రి సీతక్క చొరవతోనే సాధ్యం

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఎట్టకేలకు ఆమోదించారు. హైదరా బాద్‌లో మంత్రులు, అధికా రులతో జరిగిన కేబినెట్ సమావేశంలో ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఆమోదం తెలపడంతో ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పలుమార్లు విన్నవించారు. కాగా 2023 అక్టోబర్ 7న ఏటూరునాగారంను ఆరు మండలాలతో రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ అప్పటి



ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. జారీ చేసిన గేజిట్ ద్వారా ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించాలని అప్పటి రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టర్ సర్క్యులర్ ప్రభుత్వం ఆదేశించింది. ఆ తర్వాత ఎన్నికలు రావడంతో అభ్యంతరాలు, రెవెన్యూ డివిజన్ కదలికలలో చలనం లేకుండా పోయింది. ప్రస్తుత మంత్రి సీతక్క చొరవతో ఏటూరునాగారం, మంగపేట, కన్నాయి గూడెం, వాజేడు, వెంకటాపురం(కె), తాడ్వాయి మండలాలను కలుపుకొని ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ గా కేబినెట్‌లో ఆమోదించినట్లు తెలిసింది. సుమారుగా ఆరు మండలాల వారిగా 2.40 లక్షల మంది జనాభాతో ఏటూరు నాగారం మండలం రెవెన్యూ డివిజన్‌గా కొత్త రూపురేఖలను సంతరించుకోనుంది. కాగా మంత్రి సీతక్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏటూరు నాగరాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మేడారం మినీ జాతర-2025 ముహూర్తం ఖరారు..

నవతెలంగాణ -తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ములుగు జిల్లాలో జరిగే మేడారం జాతరకు దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు. అందుకే ఈ జాతరకు తెలంగాణ కుంభమేళా అనే పేరుకూడా ప్రసిద్ధి. జిల్లాలోని తాడ్వాయి మండ లంలోని మేడారం గ్రామంలో ఈ మహా జాతర జరు గుతుంది. జాతర సమ యంలో వనదేవతలు సమ్మక్క -సారలమ్మను పూజించేందుకు లక్షలాది భక్తులు తరలివస్తారు. రెండేళ్లకోకసారి మేడారం మహాజాతరను నిర్వహిస్తారు. అయితే మధ్యలో ఏడాది మినీ మేడారం(మండే మెలిగే పండుగ) జాతరను నిర్వహిస్తుంటారు. వచ్చే ఏడాది జరగనున్న మేడారం మినీ జాతరకు సంబంధించిన తేదీలను మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర పూజారుల సంఘం ప్రకటించింది. ఈ మేరకు మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వచ్చే ఫిబ్రవరి మాఘమాసంలో నిర్వహించే మేడారం జాతర పండగ తేదీలు, ఏర్పాట్లపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మండ మెలిగే, మినీ మేడారం జాతర తేదీల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చిన మేడారం ఈవో, పూజారుల సంఘం ఆ వివరాలను వెల్లడించారు. వచ్చే ఏడాది 2025 ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 15 వరకు మినీ జాతర నిర్వహిస్తున్నట్లు పూజారులు తెలిపారు. ఫిబ్రవరి 12 బుధవారం మండమెలిగే పండుగ నిర్వహించనున్నారు. 13 గురువారం తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 14వ తేదీన శుక్రవారం, 15 తారీకు శనివారం సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్క-సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతిస్తామని చెప్పారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురారు. కాని గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ప్రతి రెండేళ్లకోసారి మేడారం మహా జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. మేడారం మహా జాతర, మధ్యలో మినీ జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సమ్మక్క వనదేవత ప్రధాన పూజారులు సిద్దబోయిన అరుణ్, కొక్కెర కష్ణయ్య, రానా రమేష్, అభ్యుదయ సంఘం అధ్యక్షులు సిద్దబోయిన భోజారావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ అధికారులు తమ వైఖరి మార్చుకోవాలి

సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆసరా పింఛన్లు పంపిణీ చేస్తున్న పస్రా పోస్ట్ ఆఫీస్ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని లేనిఎడల ప్రజల చేతిలో శిక్ష తప్పదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పస్రా గ్రామం సుందరయ్య నగర్ లో పెన్షన్ దారులతో జరిగిన సమావేశంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితమే పెన్షన్ దారులు ఆందోళన చేయడం జరిగిందని, పోలీసులు వచ్చి అధికారుల వాంగ్మూలాన్ని రికార్డు చేసుకోవడం జరిగిందని, ఈ రికార్డులలో సుమారు మూడు నెలల నుండి రూ.16 పంపిణీ చేయడం లేదని రూ.2000 ఇస్తున్నామని పోస్టల్ అధికారులు అంగీకరించినారన్నారు. ఒక నెలా తక్కువ ఇచ్చి కాజేసిన చట్ట ప్రకారం శిక్ష తప్పదన్నారు. ఈ విషయమై ఇప్పటికే డీఆర్‌డీఎ జిల్లా అధికారి సంపత్‌రావుతో మాట్లాడడం జరిగిందని విచారణ కొరకు పోస్టల్ ఉన్నతాధికారులకు రాసి పంపడం జరిగిందని త్వరలోనే ఉన్నతాధికారులు విచారిస్తారని తెలిపారు. అధికారులు పింఛన్ తీసుకునే వారిని రూ.484 చిల్లర తీసుకొని రావాలని లేనియెడల రూ.2000 తీసుకొని వెళ్ళాలని అనడం సమంజసం కాదన్నారు. . ప్రజలు కట్టిన పన్నులతో వేతనాలు పొందుతున్న అధికారులు ప్రజలకు సర్వీసింగ్ చేయడం మరిచిపోయి ప్రజాధనాన్ని లూటీ చేయడానికి ప్రయత్నించడం విచారకరమన్నారు. . పక్క గ్రామంలో పోస్టల్ అధికారులు నీతిగా పనిచేస్తూ ప్రజలకు సర్వీస్ అందిస్తుండగా ఇక్కడ పనిచేస్తున్న అధికారులు అందుకు విరుద్ధంగా విధులు నిర్వర్తించడం, పెన్షనర్లను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పోలీసులు వచ్చి విచారించిన మార్పు రాకపోవడం దురదష్టకరమన్నారు. చిల్లర ఎంత కావాలంటే అంత బ్యాంకుల్లో మూలుగుతుందని, పోస్టల్ అధికారులు అడిగితే ఎస్‌బీఐ అధికారులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చిల్లర సాకుతో రూ.16కాజేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు సత్ప్రవర్తనతో పెన్షనర్ల పట్ల మర్యాదగా నడుచుకుంటూ చెల్లింపులు చేయాలని లేనియెడల పెన్షనర్లతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు అంబాల మురళి, పలువురు ఆసరా పెన్షన్‌దారులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఐ (ఎం) మండల కార్యదర్శిగా సోమ మల్లారెడ్డి ఎన్నిక

సీపీఐ(ఎం)పార్టీ మండల నూతన కార్యదర్శిగా సోమ మల్లారెడ్డి ఎన్నికయ్యారు. శనివారం సీపీఐ(ఎం) పార్టీ మండల మహాసభ రెండవ రోజు గుండు రామస్వామి కొట్టెం కష్టారావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా మహాసభకు ఎన్నికల పరిశీలకులుగా సీపీఐ(ఎం)పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, పొదిళ్ల చిట్టిబాబు, రత్నం రాజేందర్‌లు హాజరయ్యారు . అనంతరం మండల మహాసభలో 22 గ్రామాలకు సంబంధించిన 200 మంది ప్రతినిధులు, 18 మంది గ్రామ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మండలంలో గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలపై చర్చించారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శిగా సోమ మల్లారెడ్డిని మండల కమిటీ సభ్యులుగా, తీగల ఆగిరెడ్డి, కడారి నాగరాజు, అంబాల మురళి, గుండు రామస్వామి, గుండు లెనిన్, గొంది రాజేష్, కాపకోటేశ్వరరావు, ముమ్మడి ఉపేంద్ర చారి, క్యాతం సూర్యనారాయణ, సామ చంద్రారెడ్డి, సప్పిడి ఆదిరెడ్డి, డాక్టర్ ఐలయ్య, కొట్టెం కష్టారావు, వంక నాగేష్, కన్నోజు సదానందం, మహేందర్ రాజు, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, పిట్టల అరుణ్, సిరిపల్లి జీవన్, ఎండి అంజాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా పార్టీ మరింత బలోపేతానికి పార్టీ కృషి చేస్తానన్నారు.

బంగారం దోపిడీ కేసులో ముగ్గురి అరెస్ట్

- కారుడ్రైవరే సూత్రధారిగా కుట్ర



నవతెలంగాణ-నయీంనగర్

యజమానిని కొట్టి బంగారం ఆభరణాలు దోపిడీకి ప్లాన్‌వేసిన డ్రైవర్‌తో సహా ముగ్గురుని అరెస్ట్ చేసిన సుబేదారి పోలీసులు ,వీరి నుండి రూ.1.58 లక్షలు నగదు, రోల్డ్ గోల్డ్‌ఉంగరం,గొలుసు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి హను మకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు అరెస్ట్ చేసిన ప్రధాన నిందితుడు నర్సంపేటకు శివారులోని రాజుపేకు చెందిన బైరి రాము కీర్తి రవీందర్ అనే వ్యక్తి వద్ద కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. నిందితుడు కారు డ్రైవర్‌గా చేరినప్పటి నుండి యజమాని ఒంటిమీద వున్న బంగారం ఆభర ణాలపై కన్నుపడింది. ఇందుకోసం నిందితుడు తన మిత్రులైన రాజుపేటకు చెందిన రావుల అరుణ్‌కుమార్, మేడపల్లికి చెందిన వరుసు గణేష్‌లతో కలిసి బంగారు ఆభరణాల దోపిడీకి పథకంవేశాడు. ప్లాన్‌లో భాగంగా డ్రైవర్ బైరి రము ఈనెల 13న యజమానితో కలసి రాత్రి సమయంలో న్యూ శాయంపేట చెరువుకట్టపై ప్రయాణిస్తున్న సమయంలో అరుణ్‌కుమార్, గణేష్‌లు కారు యజమానిని కొట్టి అతని ఒంటిపై వున్న 31 గ్రాముల బంగారం, సెల్‌ఫోన్‌ను దోపిడీ చేయడంతోపాటు ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు ప్రధాన నిందితుడు కారు డ్రైవర్ బైరి రాము ఒంటి మీదవున్న రోల్డ్‌గోల్డ్ నగలు కూడా దోచుకున్నారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సుబేదారి పోలీసులు దర్యాప్తు చేసి కారుడ్రైవర్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించిఅతనిని అరెస్ట్ చేసి విచారణ చేగా, నిందితుడు నేరాన్ని అంగీకరించి ఇచ్చిన సమాచా రం మేరకు మిగితా ఇద్దరునిందితులను అరెస్ట్‌చేసినట్లు తెలిపారు.

ఈ కేసు దర్యాప్తులో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఎస్సై ఫణి, కానిస్టేబుల్లు ప్రభాకర్,లీయాఖత్‌ఆలీ, సత్యనారాయణ, రఘులను ఏసీపీ అభినందించారు.

టీపీటీఎఫ్ మండల నూతన కమిటీ

నవతెలంగాణ-వేలేరు

వేలేరు ప్రాథమిక పాఠశాలలో జరిగిన టీపీటీఎఫ్ మండల సమావేశంలో సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గంటె సదయ్య, ప్రధాన కార్యదర్శిగా బి.హరిలాల్, ఉపాధ్యక్షులుగా ఆర్.వెంకటస్వామి, ఎస్‌కే.ఆసియాసుల్తానా, కార్యదర్శులుగా టి.రమేష్, వి.సునిత, జిల్లా కౌన్సిలర్లుగా ఎండి.సత్తార్, డి.సదానందం ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన



నవతెలంగాణ-నయీంనగర్

ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు చింతా చరణ్, బైరాం హర్షిణీ, సావులసింధూజలను ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హనుమకొండలో వైద్యవిద్య పరికరాలను అందించిశాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం విద్యార్థుల తల్లితండ్రులను అభినందించడంతోపాటు ఆర్థిక సాయం అందించి ఎంబీబీఎస్ విద్య పూర్తయ్యే వరకు వారికి ఏ అవసరం ఉన్నా నా వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులి అనిల్‌కుమార్, మన్నే బాబురావు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బాణాసంచా దుకాణాలకు అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-హసన్‌పర్తి/దామెర

హసన్‌పర్తి, దామెర మండలా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో బాణాసంచా దుకాణాలను నెలకొల్పేవారు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని హసన్‌పర్తి సర్కిల్‌ఇన్స్పెక్టర్ చేరాలు, దామెర ఎస్ఐ కొంక అశోక్‌లు వేరువేరు ప్రకటనల్లో కోరారు. అన్నిరకాల ప్రభుత్వ అనుమతులు తీసుకున్న తర్వాతనే అట్టి దుకాణాలను నిర్వహించవలెనని తెలిపారు.ఎవరైనా పోలీసు వారి ముందస్తు అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలను నిర్వహించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ప్రజలు ఇలాంటి దుకాణాలను గుర్తించినచో 100కు ద్వారా సమాచారం అందించాలన్నారు.

గీత కార్మికుల పొట్టకొట్టొద్దు : కేజీకేఎస్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గీత కార్మికుల పొట్ట కొట్టొద్దని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నిజాంబాద్, వరంగల్ నేషనల్ హైవే పనుల్లో భాగంగా, ఎలుకతుర్తి గీత కార్మికులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఎక్సైజ్ శాఖకు తెలుపకుండా వారి కల్లుపారే తాటి, ఈత చెట్లు తొలగించి గీతా కార్మికుల జీవనాధారం దెబ్బతీశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు, రోడ్ కాంట్రాక్టర్లకు, కొంతమంది రాజకీయ నాయకులకు, అగ్రవర్ణ భూస్వాములకు నష్టపరిహారం చెల్లించారు. గీతకార్మికుల తాటి, ఈత చెట్లను ఇష్ట రాజ్యాంగ తొలగించడం జరుగుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.

ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలు, శాశ్వత వికలాంగులైన వారికి రూ.5 లక్షలు, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా గీతకార్మికుల పింఛన్ 4 వేలకు పెంచి ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం పక్షాన కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీతా ఎలుకతుర్తి గౌడసంఘం అధ్యక్షులు గొడిశాల కుమార్‌గౌడ్, గొడిశాల శ్రీనివాస్ గౌడ్, జనగోని లక్ష్మీనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను నియంత్రించాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాల్లో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను అరికట్టాలని బీఎస్‌యు జిల్లా అధ్యక్షులు మంద సురేష్, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎక్సైజ్ సీఐ తాతాజీకి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను మత్తుకు బానిసను చేస్తూ విద్యార్థుల భవిష్యత్తు నాశనానికి బెల్ట్ షాపులే కారణమని అన్నారు. సమయపాలన లేకుండా 24 గంటలు బెల్టు షాపులలో మద్యం దొరుకుతుండడంతో యువత మద్యానికి బానిసై చెరుప్రాయంలోనే మరణిస్తున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

శాస్త్ర సాంకేతిక రంగానికి గణితం ఒక గొప్ప వరం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గణితం సైన్స్‌కు, సాంకేతిక రంగానికి గొప్ప వరమని అన్నివిధాలుగా దోహదపడుతుందని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం గణిత విభాగం శనివారం డాక్టర్ భారవి శర్మ ఆధ్వర్యంలో ఒక రోజు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణితానికి సంబంధించిన 'లీనియర్ ఆల్జీబ్రా పాక్షిక అవకలన సమీకరణాలు' అను అంశాలపై ప్రత్యేక చర్చ జరిగింది. ఎన్ఐటి వరంగల్ రిటైర్డ్ ఆచార్యులు ప్రొఫెసర్ వైఎన్.రెడ్డి ప్రొఫెసర్ ఎస్ఎస్‌విఎన్.శర్మ ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, శాస్త్ర స్ధాంకేతిక రంగానికి లీనియర్ ఆల్జీబ్రా, పాక్షిక అవకలన సమీకరణాలు ఎలా ఉపయోగపడుతయో వివరంగా ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్ లాల్, ఆచార్య హనుమంతు ఆచార్యులు డాక్టర్ ఎల్వీ రాజకుమార్, డాక్టర్ తిరుమల దేవి, డాక్టర్ సోమయ్య ,డాక్టర్ సౌజన్య, నాగయ్య, రవికుమార్, శ్రీలక్ష్మి, మంజుల, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై గైనకాలజిస్టులు అవగాహన కల్పించాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై గైనకాలజిస్టులు వారికి స్పష్టంగా అవగాహన కల్పించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. వరంగల్ వేదికగా మడికొండలోని రెడ్డికన్వెన్షన్‌లో శనివారం జరిగిన అబస్టేట్రిక్స్, గైనకాలజీ తెలంగాణ చాప్టర్ 7వ వార్షిక రాష్ట్ర సదస్సుకు ఎంపీ కావ్య ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రధానంగా గైనకాలజిస్టులు మహిళల మానసిక, ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మహిళలకు వివిధ దశల్లో వచ్చే అనారోగ్య సమస్యలను వారికి అర్థయ్యే విధంగా వివరించాల న్నారు. కౌమార దశ నుండి గర్భిణీలు, మోనోపాజ్, క్యాన్సర్, వయోవృద్ధులు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు.

రక్తహీనత, పౌష్టిక ఆహారలోపం వంటి వాటితో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు చేయాలన్నారు. కోవిడ్ తర్వాత డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలతో సతమతమవుతున్నారని అందువలన వారి మానసిక సమస్యలు, మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని వివరించారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నుండి పరిశోధనలు చేయడానికి అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానన్నారు. ఆధునిక శస్త్రచికిత్సలు, వ్యాధులపై పరిశోధనలు జరిపే విధంగా కూడా తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారత అంటే కేవలం ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యంగా కూడా బలంగా ఉన్నప్పుడే నిజమైన సాధికారత సాధించినట్లు అవుతుందని తెలిపారు. ఇంత మంచి సమావేశాన్ని వరంగల్ వేదికగా నిర్వహించినందుకు ప్రత్యేక అభినదనలు తెలిపారు. వివిధరాష్ట్రాల నుండి సుమారు 2వేల మంది గైనకాలజిస్టులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ కర్ణాకర్‌రెడ్డి, డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ జామున దేవి, డాక్టర్ నరసిం హ రెడ్డి, డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ మధు చంద్ర, ఇతర గైనకాలజస్టులు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

నాసాకు ఎంపికైన కిట్స్ విద్యార్థులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

నాసా ఇంటర్నేషనల్ స్పేస్ యాప్ ఛాలెంజ్ - 2024కు గ్లోబల్ నామి నీకి వరంగల్ కిట్స్ కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వరంగల్ కిట్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ అద్భుతమైన సాంకేతిక పరిష్కారాలను టి-వర్క్స్ సిఇఓ తనికెళ్ళ జోగిందర్‌కు హైదరాబాద్‌లో అందించారు. తెలంగా ణకు చెందిన సిఇఓ జోగిందర్ విద్యార్థులను పతకాలతో సత్కరించారు. అంతర్జాతీయ అంతరిక్ష ఛాలెంజ్‌కోసం అంతరిక్ష సాంకేతికత, పరిశోధనలకు కిట్స్ కళాశాల విద్యార్థుల అసాధారణమైన సాంకేతిక వినూత్న ఆవిష్కరణను ప్రశంసించారు. పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్ యూనివర్శిటీలో జరిగిన నాసా స్పేస్ యాప్స్ ఛాలెంజ్ నేషనల్స్‌లో ఎంపికైన కిట్స్ వరంగల్ ఇంజనీరింగ్ స్టూడెంట్ టీమ్‌లు అంతేకాకుండా విద్యార్థులు సెక్యూర్డ్ అంతర్జాతీస్థాయి గ్లోబల్ నామినేషన్‌లు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్ రెడ్డి తెలిపారు.

వరంగల్ కిట్స్ నుండి 12 మంది విద్యార్థులు గ్లోబల్ నామినీలుగా స్థానాలను పొందిన వారిలో నిఖిల్ మదరవేన, శ్రీకర్ శ్రీరామోజు, లక్ష్మీనిరూప్ పాపాని, గుర్మాన్ సింగ్ బజాజ్, హాసిని, హరిచరణ్, ఈషా, యశ్వంత్, ఓనిసు హాస్, సహస్ర, మౌర్య, ప్రణతి ఉన్నారు. కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, వి.సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి, ఐస్క్యేర్ ఆర్‌ఈహెడ్, ప్రొఫెసర్ డాక్టర్ కె.రాజనరేందర్ రెడ్డి, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్‌ఓ. డాక్టర్ డి.ప్రభాకరాచారి, సిబ్బంది ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

- హనుమకొండ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యద ర్శు లు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో కలిసి హనుమకొండ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు రూ.8వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులకు గత మూడేళ్ల నుండి బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు. ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు.

అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపైన స్పందించి పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ రాకేష్ రెడ్డి గణేష్ అభిషేక్ సాయి సందీప్ రాజ్ కుమార్ నందిని శ్రీజ అనూష ప్రవళిక అంజలి శిరీష మానస భవాని రాజ్ కుమార్, సాయికుమార్ సందీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరులో గంజాయి పట్టివేత

నవతెలంగాణ-వేలేరు

శనివారం మండల కేంద్రం వేలేరు బస్టాండ్ సమీపంలో టాస్క్ ఫోర్స్, పోలీసు సిబ్బంది సమన్వయంతో చేసిన ఆపరేషన్ లో అక్రమంగా తరలిస్తున్న 410 గ్రాముల రూ.11250లు విలువైన గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ వివరాలు తెలుపుతూ మారుతి నగర్ హుజురాబాద్‌కు చెందిన మాటూరి తరుణ్ (20) గంజాయి అమ్మకానికి తరలిస్తుండగా వేలేరు బస్టాండ్ సమీపంలో పట్టుకున్నామన్నారు. అతని వద్ద రూ.8900లు నగదు, చరవాణి ఉందన్నారు. గంజాయి సీజ్ చేసి తరుణ్ పై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

ఫోటో గ్రాఫర్స్ సంఘం అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-దామెర

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్‌కె.హుస్సేన్ రాష్ట్రానికి రెండవసారి అధ్యక్షులుగా ఎన్నికై వరంగల్ జిల్లాకు మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా దామెర మండల అధ్యక్షు లు ప్రవీణ్‌కుమార్,ఎస్‌కె.హుస్సేన్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగయ్య, కమిటీ సభ్యులు, సూరిబాబు, మండల సభ్యులు కుమార్, పవన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎంపిపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పెంచాల ఆగయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. శనివారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, సావుల్ల కిష్టయ్య, ఇమ్మడిశెట్టి రవీందర్, సదానందం, రమేష్, వేణు,అశోక్,తిరుపతి, సుగుణాకర్, కరణ్‌బాబు పాల్గొన్నారు.

మతోన్మాద దోపిడీ విధానాలకు ప్రత్యామ్నాయం మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం

నవతెలంగాణ-శాయంపేట

దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద దోపిడి విధానాలకు ప్రత్యామ్నాయంమార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే ఏకైక మార్గమని, అందుకోసం నికరంగా నిలబడి ముందుకు సాగుతున్న పార్టీ ఎం సి పి ఐ (యు) మాత్రమేనని కేంద్రకమిటి సభ్యులు గోనె కుమార్ స్వామి అన్నారు.మండల కేంద్రంలో ఎం సి పీ ఐ (యు) పరకాల డివిజన్ కార్యదర్శి నీల రవీందర్ అధ్యక్షతన ప్రస్తుత రాజకీయాలు, మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై ఎం సి పి ఐ (యు) వ్యవస్థాపకులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ముందుగా ఓంకార్ చిత్రపటానికి సీనియర్ సభ్యులు చిలుకల రాజన్న, నాలికె రాజమౌళి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ రెడ్డి హంసా రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు కూసం బుచ్చయ్య, మంద భద్రయ్య, వక్కల కిషన్, దామరకొండ రమేష్, బల్గూరి ప్రభాకర్ రావు, బల్గూరి రాజేశ్వరరావు, ఇంద్రారెడ్డి, మహేశ్వరం రవీందర్, వెంకటేశ్వర్లు, సునీల్, అనిల్, బాబురావు, సమ్మయ్య, రంజిత్, రాజమౌళి, సదానందం, మల్లయ్య, సతీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు : డీఆర్‌వో వైవీ.గణేష్



నవతెలంగాణ-సుబేదారి

ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తుపదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూఅధికారి వైవి.గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాలులో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీఆర్‌వో వైవీ.గణేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు కా కుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీల కమన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి ఆలోచన విధానాలు, వారి వ్యవహార శైలి, అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి వారిని రి-హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్ళి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్‌షాపులు , చిన్నచిన్న సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడంలో పోలీసులదే ముఖ్యపాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు.

పోలీసులు ముఖ్యంగా పాఠశాల , జూనియర్ కళాశాల ఆవరణ లో ఉన్న అన్ని దుకాణాల పట్ల నిరంతర నిఘా, ఎప్పటికప్పుడు ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల , జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి అవగాహన సదస్సు కల్పించాలని కోరారు. ప్రతి పాఠశాల కళాశాలలో ప్రహరీ క్లబ్ ల నిర్మాణం జరగాలని అని, వాటి ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు.

ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డిసిపి సలీమా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మరం ఛాయాలన్నారు. అనుమానాస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100, టోల్ ఫ్రీ 1908 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్‌వో నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏ.సి.పిలు, నార్కోటిక్స్ , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'మెడికవర్' హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టమైన తవిచికిత్స విజయవంతం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మెరుగైన చికిత్స కోసమంటూ మెట్రో నగరాలకు పరుగుపెట్టవలసిన అవసరం లేదిప్పుడు. మొట్టమొదటి సారిగా వరంగల్ పట్టణంలోనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం ద్వారా మెడికవర్ హాస్పిటల్ వైద్య పరంగా నూతన ప్రమాణాలను నిర్దేశించింది. కార్డియాక్ సింకోపితో బాధపడుతున్న 77ఏళ్ల వరంగల్ నివాసికి అత్యంత క్లిష్టమైన తవి శస్త్రచికిత్సను విజయవంతంగా మెడికవర్ వైద్య బృందం చేసింది. అత్యంత క్లిష్టమైన గుండె చికిత్సలను చేయటంలో సుప్రసి ద్ధులైన సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ శనివారం హనుమకొండ హంటర్ రోడ్‌లో మెడికవర్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్డియాలజస్ట్ డాక్టర్ ఎ.శరత్‌రెడ్డి నేతృంలో మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, సిటివిఎస్, డాక్టర్ సజన్‌అల్లాడి అనస్థీషియా, డాక్టర్ అవనీష్.ఎస్ బృందం ఈ చికిత్సలో పాలుపంచుకుంది. ఈ చికిత్స క్లిష్టతను మెడికవర్ హాస్పిటల్ లో సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజస్ట్, క్యాత్‌ల్యాబ్ , సిటిఓ, కాంప్లెక్స్ కరొనరీఇంటర్వె న్షన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎ.శరత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోగి అత్యంత క్లిష్టమైన కార్డియాక్ సింకోపితో బాధ పడుతున్నారు. ఆయన గుండె లయసక్రమంగా లేకపోవటంతో పాటుగా ఆయన గుండెరక్తనాళాలు పూడుకు పోవటం, హార్ట్‌వాల్వ్‌లో అవరోధాలు వంటి సమస్యలతో బాధపడుతున్నారు.

ఈ తరహా సమస్యలు కలిగిన వారికి వాల్వ్ వేయటంతో పాటుగా బైపాస్ కూడా చేయాల్సి ఉంటుంది. అయితే అతని ఆరోగ్యపరిస్థితి కారణంగా తవి పిటిసిఏలను ఒకేసారి చేశాము. ఈతరహా చికిత్సలకు నైపుణ్యం, అత్యాధునిక మౌలిక సదుపా యాలు అవసరమవుతాయి. వరంగల్ లో తొలిసారి విజయవంతంగా ఈ శస్త్రచికిత్స చేయటం సంతోషంగా ఉంది' అన్నారు. మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా సింకోపి ఎటాక్‌తో రోగి సతమతమవుతున్నారు. పలుహాస్పిటల్లో ఆయన చూపించుకుని చివరగా మెడికవర్‌కు ఆయన వచ్చారు. రోగి స్థితి చూసి తొలుత 2డి ఎకో చేసాము. అందులో సివియర్ అయోర్టిక్ స్టెనోసిస్‌అనితేలింది. అనంతరం యాంజియోగ్రామ్ చేసిన తర్వాత రోగికి గుండె రక్త నా ళాలు, ఇతర సమస్యలు బయటపడ్డాయి. అతనికి సిటీ అంజియోగ్రామ్ ను తవి ప్రోటోకాల్ తో చేయడం జరిగినది. ఈ మినిమల్ ఇన్వాసివ్ ప్రొసీజర్ వల్ల రోగి త్వరగా కోలుకున్నారు. రోగికి ఎలాంటి సమస్యలూరాలేదు. మొట్టమొదటి సారిగా వరంగల్లో పిటిసిఏ అండ్ తావి ప్రొసీజర్ ఒకటేసారి మెడికవర్ హాస్పిటల్ లో చేయడం జరిగిందన్నారు.

యువత మత్తుకు బానిస కావద్దు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

యువత మత్తుకు బానిస కావద్దని సీఐ పులి రమేష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా, శనివారం దామెర గ్రామ పంచాయతీ కూడలివద్ద ఎల్కతుర్తి పోలీస్ ఆధ్వర్యంలో పోలీసు జాగతి కళాజాత బందం ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ మాట్లాడుతూ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్‌నేరాలు, అమ్మాయిల అక్రమ రవాణా, డయల్ 100, సీసీ కెమెరాల ఉపయోగాలు, మూఢనమ్మకాలు, యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసులో భాగంగా ప్రజలతో మమేకమవుతూనే, నేరస్తులపై కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఏంచేస్తున్నారని గమనించాలని సూచించారు. ఇటీవల యువత గంజాయి మత్తుకు బానిసలవుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ఎక్కువగా రైతు కుటుంబాలు వ్యవసాయం చేస్తేనే జీవనోపాధి గడుస్తుందని, పొద్దునలేచి వ్యవసాయ పనులకు వెళ్ళగా, తమ పిల్లలు ఏం చేస్తున్నారో సరిగా తెలుసుకోవడం లేదని అన్నారు. అదేవిధంగా తప్పనిసరి సాయంత్రం పిల్లలతో గంటపాటు వారి చదువుతోపాటు ఇతర విషయాలు కూడా తెలుసుకుంటే బాగుంటుందని సూచించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ విటల్, పోలీస్ సిబ్బంది బక్కయ్య, కళాజాత బృందం పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ రుక్సానా మొహమ్మద్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న రుక్సానా మొహమ్మద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి కామర్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ శంకరయ్య పర్యవేక్షణలో "కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ అకౌంటింగ్ ప్రాక్టీసెస్ ఏ స్టడీ ఇన్ సెలెక్ట్ కంపెనీస్" అనే అంశంపై పరిశోధన చేసి ఉత్తీర్ణురాలైనందున ఉస్మానియా యూనివర్సిటీ రుక్సానా మొహమ్మద్‌కు కామర్స్ విభాగంలో డాక్టరేట్ అందజేసింది. పరిశోధనలో పర్యావరణ హితం కోసం పర్యావరణంకి కార్పొరేషన్ కంపెనీలు తీసుకుంటున్న చర్యలను తెలియజేస్తూ భవిష్యత్‌లో పర్యావరణ పరిరక్షణకు కంపెనీలు నిర్వర్తించాల్సిన చర్యల్ని సలహాలుగా అందించారు. ఈ నెల 25నఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో జరిగిన మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణురాలైనందున కామర్స్ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. డాక్టరేట్ అవార్డు అందుకున్న డాక్టర్ రుక్సానా మొహమ్మద్‌ను చైర్మెన్, డిపార్ట్మెంట్ హెడ్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు, అధ్యాపకులు అభినందించారు.



రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

ముఖ్యమంత్రి బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-గణపురం

రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు క్షమాపణ చెప్పాలని గణపురం మండల మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచెట్టు చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటి వరకు రైతులకు రుణమాఫీ జరగక ఇబ్బంది పడుతున్నారని, యాసంగి, వానాకాలం పంటలకు రైతు భరోసా ఇవ్వలేదని, వరి పంటకు 500 బోనస్ ఇస్తానని చెప్పి మాట తప్పారని, అన్నారు. మళ్లీ ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ ఇస్తామని అనడం సిగ్గుచేటని అన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, వరి పంటకు అన్ని రకాల ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని, 2పంటల పెట్టుబడి సాయం ఎకరాకు రూ.15000 తక్షణమే విడుదల చేసి రైతుల ఖాతాల్లో ఎయాలన్నారు . మేనిఫెస్టోలో చెప్పినట్టు కౌలు రైతులకు న్యాయం చేయాలని, భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12000వేలు ఇవ్వాలని, 3లక్షల వరకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో రైతుల పక్షాన పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలిని చేరదీసిన 'సఖీ'

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మానవసేవ మాధవ సేవ అని సఖి కేంద్రం నిర్వాహకురాలు గాయత్రి అన్నారు. శనివారం గాయత్రి విలేకరులతో మాట్లాడారు.. భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలం, గిద్ద ముత్తారం గ్రామంలోని బస్సు షెల్టర్ లో గత పది రోజుల నుండి ఒక వృద్ధురాలు ఉంటుందని, ఆ గ్రామానికి చెందిన బైరి కుమార్, హరీష్‌గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు మహిళా హెల్ప్ లైన్ 181కి ఫోన్ చేయడంతో తక్షణమే సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేసి ఆమెను సఖి సెంటర్‌లో చేర్పించుకున్నట్టు తెలిపారు. మహిళా హెల్ప్ లైన్ కి కాల్ చేసి మాకు సమాచారం అందించిన గిద్దముత్తారం చెందిన వ్యక్తులు బైరి కుమార్, హరీష్‌లను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రెస్క్యూలో మల్టీ పర్పస్ సుమలత, డ్రైవర్ కుమార్ పాల్గొన్నారు.



ఎంజీఎం హైస్కూల్లో ఫ్రూట్స్ డే దినోత్సవం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్‌లో శనివారం ఫ్రూట్స్ డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మొక్కల నుండి లభించే వివిధ రకాల పండ్ల ప్రాముఖ్యత, నిజ జీవితంలో వినియోగం గురించి ప్రీ ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల పండ్ల ఆకతుల వేషధారణ, క్విజ్ నత్య ప్రదర్శనలతో పాఠశాలను పండ్ల తోటగా మార్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ పండ్లు ఆరోగ్యకరమైన ఆహారంలో ముఖ్యమైన భాగమని, అవసరమైన విటమిన్లు, ఖనిజాలకు మూలంగా భావిస్తారని తెలిపారు. కాబట్టి పిల్లలకు, తల్లిదండ్రులకు పోషకాహార, ఆరోగ్య ప్రయోజనాలపై మరింత అవగాహన పెంచడానికి ఫలవంతమైన ఆలోచనలు కలగజేయడానికి, ఉత్తమ జీవన విధానానికి నాంది పలుకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయినిలు రేవతి, ఝాన్సీ, స్వర్ణలత, కాళేశ్వరి, హీనా,లక్ష్మి, శ్వేత, దివ్య, వనజతో పాటు పి.డి మోహన్, రమేష్ గార్లు పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని శనివారం భూపాలపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ.. ఆరేండ్లుగా స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల పైన బకాయిలు ఉండటం వల్ల ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్‌లో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస నరేష్, ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమిటీ కార్యదర్శి కామ్రేడ్ నిఖిల్, ఎస్ఎఫ్ఐ సంఘమిత్ర డిగ్రీ కళాశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బీరన్న గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని నగరంపల్లి గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరన్న గుడి నిర్మాణానికి పూర్తిస్థాయి సహకారం అందిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చినట్టు బీరన్న కురుమ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం గ్రామం శివారులో బీరన్న గుడి నిర్మాణం చేపట్టే స్థలంలో డోజర్ సహాయంతో చదును చేశారు.అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అటువైపుగా వెళ్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్ నిర్మాణ స్థలం వద్ద ఉన్న కురుమ కులస్తులతో ఆగి మాట్లాడుతూ గుడి నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు మేక మల్లయ్య, బండారి నాగరాజు, వెంగళ బుచ్చయ్య,అమత రవి, ధంసాని రాజయ్య, కోరే అశోక్, వెంగల రమేష్, రాజయ్య, భూమ రాజు,పెద్ద రవి, కోరే సాంబయ్య, బుడిమే రవి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం దేవాలయంలో హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి బీవి వేణుగోపాల్ హైదరాబాద్ శనివారం కుటుంబ సభ్యులతో మహదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అర్చకులు, వేద పండితులు ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారికి అభిషేకం, శుభానంద అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి ఆలయంలో జడ్జి దంపతులకు బుర్రి శ్రీనివాస్ సూపరింటెండెంట్ శేష వస్త్రాలతో సన్మానించగా అర్చక స్వాములు, వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఓఎస్‌డి బోనాల కిషన్, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, మహదేవపూర్ సీఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి, మహదేవపూర్ డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, వివిధ జిల్లా కోర్టు జడ్జిలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



అర్ధరాత్రి బాలికల హాస్టల్లోకి చొరబడ్డ యువకుడు

పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇన్‌చార్జి ప్రిన్సిపాల్
ఆరా తీస్తున్న పోలీసులు
చొరబడ్డ వ్యక్తి చిత్రాలు సీసీ కెమెరాల్లో రికార్డు..
భయాందోళనలో బాలికలు ..
ఇన్‌చార్జిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్





నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లోకి అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి చొరవబడిన ఘటన ఈ నెల 24న అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఆ యువకుడు హాస్టల్లోకి గేటుపై నుండి కేకు పట్టుకుని దూకిన దృశ్యాలు సిసి కెమెరాలు రికార్డు అయ్యాయి. ఈ విషయాన్ని ఇన్చార్జి వార్డెన్ కప్పిపెట్టగా విషయం తెలుసుకున్న డీఈవో రాజేందర్ హాస్టల్‌ను శనివారం ఆకస్మికంగా సందర్శించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్‌చార్జి ఎస్ఓ సుమలత విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం బయటికి పొక్కడంతో బాలికలు వారి తల్లి దండ్రులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. విద్యార్థి సంఘాల నాయకులు వేల్పుల రాజ్‌కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న మోడల్ బాలికల వసతి గృహంలో జరిగిన ఘటనకు పూర్తి బాధ్యత ఇన్‌చార్జి, సిబ్బంది ఇదేనని అన్నారు. రెండ్రోజులుగా ఈ విషయాన్ని కప్పిపుచ్చారని, బాలికల వసతి గృహానికి సంబంధించిన సెక్యూరిటీ సిబ్బంది,ఉపాధ్యాయులు సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గుర్తుతెలియని యువకులు హాస్టల్లోకి చొరబడడం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని హాస్టళ్లలో జిల్లా అధికారులు పర్యవేక్షణ లేకపోవడం ఇన్‌చార్జిలతోకొనసాగించడం వల్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, అందుకు బాధ్యులైన సిబ్బందినిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

రాష్ట్రంలోనే భూపాలపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రూ.844లక్షలతో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లిని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలల్లో రూ.8 కోట్ల 44 లక్షలతో యం.ఆర్.ఆర్ నిధులు, సీ.ఎస్.ఆర్(టీజీ జెన్కో)నిధులతో నూతన బీటీ రోడ్లు, మోడల్ అంగన్వాడీ భవన భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు.గాంధీనగర్, గణపురం, సీతారాంపూర్, నగరంపల్లి, ధర్మారావుపేట, పరశురామ్ పల్లి, వెంకటేశ్వర్లపల్లి, చెల్పూర్ ఎస్సీ కాలనీ లల్లో ఒక్కో భవనానికి రూ.20 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. అనంతరం రూ.320 లక్షలతో ధర్మారావు పేట నుండి పెద్దాపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, రూ.72 లక్షలతో పరశురామ్ పల్లి నుండి బస్వరాజుపల్లి గ్రామం వరకు, రూ.168 లక్షలతో బస్వరాజుపల్లి నుండి రవినగర్ వరకు మరియు రూ.124 లక్షలతో చెల్పూర్ నుండి బొబ్బలోనిపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ . భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివద్దే లక్ష్యంగా రేయింబవళ్లు పని చేస్తున్నట్లు తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి సీతక్క సహకారంతో రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వం అభివృద్ధిని మరిచి సంపాదనే ధ్యేయగా పని చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ అప్పులు ఉన్నప్పటికీ గ్రామాలను అభివద్ధి చేసేందుకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జన్కో సీఈ ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, తహసిల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, కాంట్రాక్టర్ లక్కం రాములు, అంగన్‌వాడీ సూపర్వైజర్‌లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రణాళికతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

పక్కా ప్రణాళికతో వరి ధాన్యం ఉత్పత్తి ఆధారంగా అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్లోని ఐడివోసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ వానాకాలం వరి ధాన్యం కొనుగోలు చేయుటకు మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్-ఏ రకానికి రూ. 2320, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ప్రతీ క్వింటాలుకు అదనంగా రూ. 500 చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా, వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే పరిష్కారానికి చొరవ తీసుకుంటానని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, జిల్లా మేనేజర్ రాములు, డీసీవో వాల్య నాయక్, ఇంచార్జీ డిఆర్డిఓ అవినాష్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డీఎంవో కనకశేఖర్, అన్ని మండలాల పీఏసీఎస్ చైర్మన్లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, మండల అగ్రికల్చర్ అధికారులు, ధాన్యం సప్లై చేసే కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- నవంబర్ 2న మూల్యాంకనం
- నవంబర్ 5న ఫలితాల నమోదు
- నవంబర్ 16న ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

సిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య

నవతెలంగాణ-మహదేవపూర్



జిల్లాలో జరుగుచున్న సమ్మేటివ్ అసెస్మెంట్ - పరీక్ష ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులను జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు అసిస్టెంట్ కార్యదర్శి శంకర్ భద్రయ్య కోరారు. శనివారం జరుగుచున్న పరీక్షలను మహాదేవపూర్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కాళేశ్వరం పాఠశాలను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని, ఉత్తీర్ణత శాతం పెంపొందించేలా పాటు పడాలని, విద్యాభివద్ధికి కృషి చేయాలని, విద్యార్థులలో క్రమశిక్షణ విలువలు పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. నవంబరు 2న పరీక్ష జవాబుల పత్రములను మూల్యాంకనము చేయాలని, నవంబర్ 5న ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నవంబర్ 16న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని చర్చించి ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేయాలని సూచించారు. ఆయన వెంట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పెంటి సతీష్, బానయ్య, ఉపాధ్యాయులు రాజేందర్, సువర్ణ, విజయశ్రీ, వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయులు కలికోట ప్రకాష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం గొల్లబుద్ధారం పాఠశాలను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలోని ఉన్నత, ప్రాథమిక అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఏ వన్ పరీక్షల సరళిని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా భోజనం అందించాలని, ఇన్చార్జి ఉపాధ్యాయురాలు గతవారం విద్యార్థులకు కోడిగుడ్డు అందించలేదని తెలుపగా సమస్యలు పునరావతం కాకుండా చూడాలని ఏజెన్సీని హెచ్చరించారు. వారానికి మూడు రోజులు కోడిగుడ్డు అందించాలని పుష్టికరమైన ఆహారం కూరగాయలు, పప్పు సాంబారు అందించి, విద్యార్థుల మరుగుదొడ్లను పరిశీలించారు.ప్రతిరోజు బ్లీచింగ్ పౌడర్ ఉపయోగిస్తు శుభ్రంగా ఉంచాలని, పాఠశాలలోని ఆధునికరించబడిన స్టీమ్ ల్యాబ్‌ను పరిశీలించి ఉపాధ్యాయులచే ఐఎఫ్పి ప్యానల్ ద్వారా అందిస్తున్న విద్యావిద్యానాన్ని పరిశీలించారు. విద్యార్థులను గణితం, సైన్స్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాఠశాలలోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఎంపీడీవో గొల్ల బుద్ధారం సెక్రటరీ, గొల్ల బుద్ధారం తండా సెక్రటరీ కారోబార్, డిఎన్టిపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు మానస పాల్గొన్నారు.

రూ.2.50లక్షల ఎల్‌ఓసీ అందజేత

. నవతెలంగాణ మహదేవపూర్



కాటారం మండలం గుమ్మల్లపెల్లి గ్రామానికి చెందిన మహదేవపూర్ మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు బంధువులు కుడిమెత అంజలి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కావాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2లక్షల50 వేల ఎల్‌వోసి మంజూరు చేయించారు. ఈ చెక్కును మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహాయకులు వారికీ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి వ్యక్తిగత నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు.

పోలీస్‌స్టేషన్ పరిసరాల్లో శ్రమదానం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను సిఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి శనివారం మధ్యాహ్నం శ్రమదానం పాటించి శుభ్రం చేశారు. వ్యక్తిగత శుభ్రత లాగానే పరిసరాలతో శుభ్రంగా ఉంచుకోవాలని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ యాకయ్య సురేందర్ కానిస్టేబుల్స్ అస్లాం నవీన్ లాల్ సింగ్ లింగన్న సందీప్ నాగరాజు ఉమెన్ కానిస్టేబుల్స్ హోంగార్డ్ ప్రసాద్, రాజయ్య పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వేతో మహిళా ఉద్యోగులకు ఇబ్బందుల

- ఏఈఓల జిల్లా జేఏసీ చైర్మన్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



డిజిటల్ క్రాప్ సర్వే పేరుతో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులు ఫీల్డ్‌లో అనేక ఇబ్బందుల పాలవుతున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏఈఓ జేఏసీ చైర్మన్ పోలు ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. శనివారం మీడియాకు ప్రవీణ్ విడుదల చేసిన ప్రకటనలో మహిళా ఏఈఓ లకు ఫీల్డ్ వర్క్ లో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని, సిబ్బంది కొరత మూలంగా అధిక పని భారం కలుగుతుందని పేర్కొన్నారు. డిజిటల్ క్రాప్ పేరుతో ఫీల్డ్‌లోకి వెళ్లినప్పుడు నిర్మానుష్య ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. తగిన సిబ్బంది లేకపోవడం కారణంగా పని ఒత్తిడితో పాటు ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. ఏఈఓలు రకరకాల పనుల వల్ల పని భారంతో పాటు మానసిక ఒత్తిడికి గురవడం ఒకవంతు అయితే, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఏఈఓ లను సస్పెండ్ చేయడం, జీతభత్యాలు నిలిపివేయడంతో కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఈఓల సమస్యల పట్ల నిరసన వ్యక్తం చేసిన నేపథ్యంలో బుధవారం జరిగిన చర్చల్లో హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఏఈఓల విభాగం డిసిఎస్‌ను మాత్రమే వ్యతిరేకిస్తున్నదని, డిసిఎస్ పట్ల కేంద్ర ప్రభుత్వ గైడ్లైన్స్, రాష్ట్ర వ్యవసాయ శాఖ వ్యవహరిస్తున్న తీరు భిన్నంగా ఉన్నదని ఆరోపించారు. ఈ వ్యవహార శైలితో వ్యవసాయ శాఖలో ఏఈఓలను తొలగించే ప్రక్రియ చేపట్టిందా అనే విమర్శలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏఈఓల సమస్యలు, పోరాటాలను ఉద్దేశించి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని వాపోయారు. ఇకనైనా వెంటనే వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఏఈవల పట్ల సానుకూల వైఖరి ప్రదర్శించి, సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

సూచిక బోర్డులను కమ్మేసిన పిచ్చి మొక్కలు

పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

నవతెలంగాణ టేకుమట్ల



మండలంలోని వెలిశాల గర్మిళ్లపల్లి ప్రధాన రహదారిలో ఉన్న సూచిక బోర్డుల చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అసలు బోర్డులే కనబడకుండా పోతున్నాయి. దూర ప్రాంతాలకు, మారుమూల గ్రామాలకు వెళ్లే వారి కోసం ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు కనబడక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సూచిక బోర్డుల చుట్టూ పిచ్చిమొక్కలను తొలగింపజేసి మూల మలుపులు, సూచికలను తెలిసేలా చేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

వీఆర్ఏ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



వీఆర్ఏ వారసుని కుటుంబానికి అండగా ఉంటామని వీఆర్ఏ జేఏసీ జిల్లా చైర్మన్ చెన్నపురి హరీష్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి మండలంలోని గొల్లబుద్దారం గ్రామానికి చెందిన 61ఏండ్లు పై బడిన వీఆర్ఏ వారసుడు పక్కల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా జిల్లా చైర్మన్ హరీష్ ఆధ్వర్యంలో దశ దిన కర్మలో పాల్గొని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడారు. వీఆర్ఏ వారసులు రాష్ట్రవ్యాప్తంగా 30 మంది మృతి చెందారని,తక్షణమే ప్రభుత్వం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, మధు, రాజు కుమార్, రమేష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు 'పుట్ట మధు' పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని అన్నారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాదారి శ్రీనివాస్ దశదిన కర్మ కార్యక్రమంలో శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనసూరి వెంకన్న ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, గ్రామ నాయకులు మంచిర్యాల శ్రీనివాస్, మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఏరియా మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ -కోల్ బెల్ట్



భూపాలపల్లి ఏరియాలో పని చేస్తున్న మహిళా బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్లకు శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. సర్ఫేస్‌లో 16 డెసిగ్నేషన్లలో ఖాళీలు ఉన్నట్టు, ఆసక్తి, అర్హత కలిగిన మహిళా ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రవీంద్ర, ఏజీఎం ఎస్ జోతి, ఏసీ ఎంఓ డాక్టర్ పద్మజ, పర్సనల్ మేనేజర్ మారుతి, ఎంవీటీసీ మేనేజర్ పాఠక్, డివైపిఎం గుండు రాజు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంజీవరావు పాల్గొన్నారు.

నాలుగులైన్ల రోడ్డుకు నిధులు మంజూరు

త్వరలో రూ.18కోట్లతో పనులు ప్రారంభం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని గాంధీనగర్ బుద్ధారం వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి 18కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలి పారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగులైన్ల రోడ్డుతో గణపురంకు మహర్దశ రానుందన్నారు.ఈ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గాంధీనగర్ నుండి బుద్ధారం వరకు నాలుగు లైన్ల రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేస్తానన్నారు. ఇప్పటికే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ పోల్స్ . కావాల్సిన సామగ్రి కోసం నివేదిక తయారు చేస్తున్నారన్నారు. ఘనప సముద్రం చెరువులో బోటింగ్, కట్టమీద రెస్టారెంట్, సీసీ రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు.కోటగుళ్ల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని, ఆ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. వెలుతుర్లపల్లి నుండి కొండాపురం వరకు డబుల్ రోడ్డు మొరంచ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులుమంజూరు అయ్యాయని తెలిపారు. కొండాపురం నుండి గుర్రంపేట వరకు కూడా రోడ్డు మంజూరు అయిందని, ఆ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి సీతక్క సహకారంతో భారీగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ 4
జనగామ
ఆదివారం | అక్టోబర్ 27, 2024 | www.navatelangana.com

అంగన్వాడి సిబ్బందిని నియమించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-బచ్చన్నపేట
మండలంలోని లింగంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి మూడు అంగన్వాడి కేంద్రాల్లో ఫస్ట్ కేంద్రంలో టీచర్ లేక మూడవ కేంద్రంలో ఆయా లేక పిల్లలు గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు తాడేం రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో వెంటనే ఏ సెంటర్లలో సిబ్బంది కొరత ఉన్నదోఆ సెంటర్లలో వెంటనే సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం)గ్రామ శాఖ బృందం ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడీ కేంద్రాలను, స్కూలును సందర్శించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటమ్మ, శాఖా కార్యదర్శి బడం గల్ బలరాములు, సభ్యులు అమ్మరాజు లక్ష్మి, ముచ్చనపల్లి కుమార్, జంగా పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఇంచార్జీ డీపీఎం కవిత తెలిపారు. మండలంలోని తాటికొండ గ్రామంలో సాధన గ్రామైఖ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేందాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏగ్రేడ్‌కు రూ.2320, కామన్‌రకానికి రూ. 2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్నవడ్లకు ఈ సీజన్ రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రవాణా, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎం కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు ఎడమ కట్టమల్లు, మహిళా అధ్యక్షురాలు స్వప్న, యమున, లక్ష్మి, రమ, స్వరూప, ఏఈఓ శ్రావణి, రత్నాకర్ రెడ్డి, పండుగ బద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయకపోతే యుద్ధమే

నవతెలంగాణ-లింగాలఘణపురం
ఎస్సీ వర్గీకరణను అమలు చేయకపోతే రేవంత్ సర్కార్ తో యుద్ధమేనని, దేశంలో మేమే మొదట వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేయడం నమ్మిన జాతికి నమ్మక ద్రోహం తలపెట్టడమేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్‌లుఅన్నారు. శనివారం మండలం లోని నెల్లుట్ల ఎస్సి వర్గీకరణపై రేవంత్‌రెడ్డి సర్కార్ చేస్తున్న ద్రోహాన్ని నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణను తక్షణమే రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కేంద్రంగా జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు లింగాల గణపురం మండల నుంచి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు నల్ల ఉపేందర్, గడ్డం సోమరాజు, స్పందన, సోమరాజ్, అనిల్, ప్రశాంత్, శివ,శేఖర్, యాదయ్య, నరేష్, నల్ల మైసయ్య, అంజయ్య, రాజు, సందీప్ తరలివెళ్లారు.

మారని అధికారుల పేర్లు



నవతెలంగాణ-పాలకుర్తి
సమాచారహక్కుచట్టం 2005 బోర్డుపై ఎస్సై, సీఐలు బదిలీ అయి 8 నెలలు గడుస్తున్నప్పటికీ అధికారుల పేర్లు మారలేదు. పాలకుర్తి ఎస్సైగా దూలం పవన్ కుమార్, పాలకుర్తి సీఐగా గట్ల మహేందర్ రెడ్డి విధులు నిర్వహిస్తుండటంతో బదిలీ అయిన అధికారులు పేర్లు సమాచార హక్కు చట్టం 2005 బోర్డుపై ముద్రించి ఉండడం గమన హారం. పోలీస్ స్టేషన్‌ను డిసిపి, ఏసీపీలు సందర్శించి తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ పోలీస్‌స్టేషన్ ఎదురుగానే బదిలీఅయిన అధికారుల పేర్లతోనే బోర్డు దర్శనమిస్తుంది.

విద్యుత్ కార్మికుల శ్రేయస్సే ముఖ్యం



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్
కార్మికుల శ్రేయస్సే ముఖ్యంగా పనిచేస్తున్న ఏకైక యూనియన్ ఐఎన్టీయూసీ -327 సంఘ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నీలం ఐలేష్ అన్నారు. 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మిక హక్కుల్ని కాపాడాలని సదుద్దేశ్యంతో 1954 డాక్టర్ నీలం సంజీవరెడ్డి స్థాపించినట్లు వివరించారు. రాష్ట్ర సెక్రటరి జనరల్ ఇనుగాల శ్రీధర్ ఆధ్వర్యంలో మిగిలిన పాతపెన్షన్ అమలు, 2011 బ్యాచ్ జెఎల్‌ఎంల సర్వీసు, ఆర్టిజన్, అన్‌మాన్డ్ వర్కర్స్, స్పాట్ బిల్ రీడర్స్, ఎస్పిఎం కార్మికుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఐఎన్టీయూసీ కార్మికుల పక్షపాతిగా సమస్యల్ని పరిష్కరించడంలో ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ డివిజన్ అధ్యక్షులు ఓ.యాదగిరి, కార్యదర్శి బి.రాజ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.ఫయాజ్, కోశాధికారి జి.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.పెద్దిరెడ్డి సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, వీరస్వామి, శ్రీధర్, లక్పతి, దేవికా, లత, అరుణ, రాజు, అశోక్, కుమార్, సతీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సారు కనికరించండి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
దాదాపు రెండునెలలకు పైగా పనిచేయని లిఫ్టులతో ఇబ్బంది పడుతున్న కలెక్టరేట్ ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు కలెక్టర్ సారు కనికరించండి అంటూ కోరుతున్నారు. పనిచేయని రెండు లిఫ్టులతో ప్రజలు, ఉద్యోగులే కాకుండా ముఖ్యంగా దివ్యాంగులు కలెక్టరేట్‌కు వచ్చేందుకు విముకత చూపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని లిఫ్టులకు మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు.

'వాసవి సేవాదళ్' జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రవణ్‌కుమార్

నవతెలంగాణ-జఫర్‌గడ్
జఫర్ గడ్ గ్రామానికి అనుబంధ గ్రామమైన వడ్డే గూడెం గ్రామానికి చెందిన బో నగిరి శ్రవణ్ కుమార్ 'వాసవి సేవాదళ్' జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ , మండల అధ్యక్షులు రేవూరి రమేష్ ,జిల్లా నాయకులు కష్ణమూర్తి ,మండల నాయకులు దోడ రమేష్ ,యుగంధర్ ,సోమేశ్వర్, రవి, శ్రీనులకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ఆర్యవైశ్య డైరెక్టర్‌గా సోమేశ్వర్

నవతెలంగాణ-జఫర్‌గడ్
జనగామ జిల్లా ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్ గా దాంశెట్టి సోమేశ్వర్లు నియమించినట్లు ప్రకటన విడుదల చేశారు. మండల కేంద్రానికి చెందినదాంశెట్టి సోమేశ్వర్ జనగామ జిల్లా డైరెక్టర్ గా నియమించడం జరిగిందని. సోమేశ్వర్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించి పోరాడుతాన్ని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్, మండల అధ్యక్షులు రేవూరి రమేష్, జిల్లా నాయకులు కష్ణమూర్తి, మండల నాయకులు శ్రవణ్ కుమార్ ,మణికాంత్,. దోడ రమేష్ , పటూరి.శ్రీధర్, . అంచురి యుగంధర్ , రవి ,అంచూరి శ్రీను, ప్రతినిధులకు కతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని పెద్దకోడపాకకు చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం పెంచాల ఆగయ్య జనగామ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. శనివారం మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సందర్శించి సిరికొండ మధుసూదనాచారి సందర్శించి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గుర్రం రవీందర్, నాయకులు బుర్ర విజయ్, మాముసూరు రాజయ్య పాల్గొన్నారు.

అక్రమ దీపావళి మందు గుండు స్వాధీనం

రూ.24 లక్షల 23వేల బాణాసంచా సీజ్

ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



నవతెలంగాణ-హసన్‌పర్తి
మండలంలోని అర్వపల్లిలో అనుమతి లేకుండా,అక్రమంగా నిలువ చేసిన రూ.24,23,400లు దీపావళి విలువైన మందు గుండు సామాగ్రి, బాణాసంచానుస్వాధీనం చేసుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు. ఈ మేరక సిఐ మాట్లాడుతూ తనతో పాటు ఎస్.ఐ లు రవి, దేవేందర్, సిద్దయ్య, సిబ్బంది శుక్రవారం రాత్రి అర్వపల్లి గ్రామంలో తనిఖీ నిర్వహించామని పేర్కొన్నారు. తనిఖీలో గుల్లపల్లి రాజు, గుల్లపల్లి రమేష్ ల ఇంటిలో అక్రమంగా, మోతాదుకు మించి నిలువ చేసిన దీపావళి మందు గుండు సామాగ్రి ,బాణాసంచాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇండ్లలో అక్రమంగా నిల్వచేసిన, ఆ ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ చేరాలు తెలిపారు.

పార్టీ ఫిరాయింపుల ద్వారాలు తెరిచిందే బీఆర్ఎస్ పార్టీ

- ప్రోత్సహించిన కేసీఆర్ వ్యభిచారియేనా..?
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్
కేసీఆర్ రాజకీయ జీవితం కాంగ్రెస్‌తో ప్రారంభించి, తెలుగుదేశం పార్టీ లోకిమారి, తర్వాత టీఆర్ఎస్ పార్టీ పెట్టి, బీఆర్ఎస్ గా మార్చారని.. ఇలాగైతే కేటీఆర్ దృష్టిలో కేసీఆర్ రాజకీయ వ్యభిచారియేనా..? పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి రాజకీయ వ్యభిచారానికి ద్వారాలు తెరిచింది మీరుకాదా.. కేటీఆర్ ? కాస్తంత సిగ్గుండే మాట్లాడుతున్నావా ? అని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ మారిన వారి పట్ల దిగజారుడు, జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేశారని పార్టీ మారిన వారు వ్యబిచారులని సంబోధించడం జరిగిందని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ సరళమైన భాషలో ఆచితూచి, జాగ్రత్తగా మాట్లాడాలని హైకోర్టు సూచించినప్పటికీ, అదిమరచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానంలో ఉండి ఈ తీరుగా మాట్లాడడం తీవ్రంగా ఖండించారు. అనేక దశాబ్దాలుగా అనేక సందర్భాలలో అనేకమంది పార్టీలు మారారని.. పార్టీ ఫిరాయింపుల చట్టం వచ్చినాక, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో పార్టీ ఫిరాయింపులు జరిగాయని, ప్రభుత్వాలే కూలిపోయి, మారిపోయానని, పార్టీ ఫిరాయింపు చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుని, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం వంటి అవసరతను బట్టి మారుతున్నారన్నారు. ఈక్రమంలో కోర్టు ఇస్తున్నటువంటి తీర్పులు గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు.

రాష్ట్రంలోపార్టీ మారిన ఎమ్మెల్యేలపైన హైకోర్టులో కేసు నడుస్తున్నదని, ఇరువైపుల వాదనలు వింటున్నదని, కోర్టు తీర్పు ఏరకంగా వచ్చినా, అనుకూలమైన, వ్యతిరేకమైన తీర్పుకు కట్టుబడి ఉంటానని చెప్పారు. శిరసావహిస్తామని అన్నారు.

2014 నుంచి 2023టిఆర్ఎస్ తర్వాత బీఆర్ఎస్ దాదాపు పదేండ్లు అధికారంలో ఉందని, అనేకమంది ఎమ్మెల్యేలు పార్టీ మారారని, ఫిరాయింపులను అప్పుడు ప్రోత్సహించారని, టిడిపి, కాంగ్రెస్, వైఎస్సార్సీపీ, చివరికి ఒక్క సిపిఐ ఎమ్మెల్యేను సైతం అన్ని శాసనసభా పక్షాలను పార్టీలో చేర్చుకున్నారని, మారిన ఎమ్మెల్యేలకు కేబి నెట్‌లో అవకాశాలు ఇచ్చారని, అప్పుడు ప్రజాస్వామ్యం నైతికత గుర్తుకురాలేదని.. పార్టీలు మారిన వారిని కేబినెట్లో పెట్టుకుని 2014 18 మధ్యకాలంలో టిడిపి నుంచి గెలిచిన శ్రీనివాస్‌యాదవ్‌ను మంత్రిని చేసి 2018-23 మధ్యలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సబితాఇంద్రారెడ్డిని మంత్రిని చేసినప్పుడు సిగ్గు అనిపించలేదాని ఎద్దేవా చేశారు. గతంలో మీరేం చేశారో, చట్టాలను ఏ విధంగా గౌరవించారో తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. అసహనం, అహంకారం, బలుపుతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు గమనిస్తున్నారని, సహించరని అన్నారు. తన కంటే హరీష్ రావు ముందుగా వెళ్తున్నాడనే భయంతో సభ్యత, సంస్కారం కోల్పోయి మాట్లాడుతుండటం కనిపిస్తుందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా పది నెలలుగా ప్రజలకు కనబడకుండా ఫాంహౌస్ లో ఏరాష్ట్రంలో ఏ నాయకుడైనా ఉన్న దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయా.. ప్రజా సమస్యలపై ముందుకు ఏనాడు రాలేదని, పదేండ్లుగా పాలనలో ఉండి ప్రజలకు కనిపించకపోవడం దౌర్భాగ్యమన్నారు. 2014 ముందు 2024 మంత్రిగా దిగిపోయేనాటికి కేటీఆర్ ఆస్తులెన్నో లెక్కతేల్చాలన్నారు.

వేలాది ఎకరాలు, వేల కోట్లు, హైదరాబాద్ నగరంలో బినామీ పేర్లతో బహుళ అంతస్తులు ఎలా వచ్చాయో, ధరణి అడ్డుపెట్టుకొని హైదరాబాద్ చుట్టూతా అత్యంత విలువైన భూభూముల్ని ఏరకంగా దోచుకున్నారో ..ప్రజలకు వివరించి చెప్పగలుగుతారాని ప్రశ్నించారు. భారతదేశంలో అత్యంత రాజకీయ ధనవంతుడంటూ ఉందంటే కేటీఆర్అన్నారు. సుద్దపూసలాగా..మిడిమిడిజ్ఞానంతో మాట్లాడొద్దని హెచ్చరించారు. తనకెప్పుడూ ఇంకొకరిపై అసభ్యంగా మాట్లాడటం ఉద్దేశ్యం కాదని, ఇష్టారీతిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే.. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయని మాట్లాడినట్లు తెలిపారు. కల్వకుంట్ల కుటుంబమంతా తెలంగాణపై పడి ఎలా దోచుకున్నారో, విచ్చలవిడిగా భూముల రెగ్యులరైజ్, కాంట్రాక్ట్, కమిషన్లు పంచుకున్నారో అందరికీ తెలుసుననే సంగతి మర్చిపోవద్దన్నారు. పూర్తిగా సంవత్సరం నిండని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒంటి కాలుతో లేస్తున్నారే, పదేళ్ల కాలంలో మీరు చేసిన ఘనకార్యం ఏంటని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ను ఓడించినందుకు ప్రజలే తప్పు చేసినట్లుగా బాధపడుతున్నారని మాట్లాడటం ఆపార్టీ అహంకారపు, నియంతత్వ పోకడలకు ప్రజలు గమనిస్తున్నారన్నారు. తాను పార్టీ మారానని దాచుకోవడం ఏమీ లేదని నియోజకవర్గ అభివృద్ధి ఎజెండాగా పార్టీ మారానని, ప్రతిపక్షంలో ఉంటే ఆశించిన ప్రగతిని సాధించలేనేమోనని ప్రజలకు పలుమార్లు తెలిపానని, లోక్ సభ ఎన్నికల్లో దాదాపు 55వేల ఓట్ల మెజారిటీ ఈనియోజకవర్గ ప్రజా ఆశీర్వాదంతో వచ్చిందని తెలిపారు.

ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సీహెచ్. నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, డైరెక్టర్ చింత ఎల్లయ్య, గడ్డమీది సురేష్, పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, కోతి రాములు, బొమ్మిశెట్టి బాలరాజు, ఎన్నకూస కుమార్, రజాక్ యాదవ్, నీరటి ప్రభాకర్, వెంకటయ్య, పోశాల క్రిష్ణమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం : కలెక్టర్



నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్
ఓటర్ జాబితా సవరణ 2024-25కు సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం తెలిపారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రామ్ కింద ఎలక్టోరల్ రోల్‌లో పేరు నమోదు, ఎలక్టోరల్ రోల్‌లో వారిప్రస్తుత వివరాలను సరిదిద్దడం, మరణించిన కుటుంబ సభ్యుల పేరును తొలగించడం గురించి ఓటర్లకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాల్ని చేపడుతున్నట్టు కలెక్టర్ వివరించారు. జనవరి 1, 2025 నాటికి 18 ఏళ్ళ నిండి ఉండే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరు గా నమోదయ్యి, ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఓటరు నమోదు అలాగే ఓటింగ్ శాతం పెరగడంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్



నవతెలంగాణ-పాలకుర్తి
ఆపదలో ఉన్నవారికి రక్త దానం చేయడం ప్రాణదా నం తో సమానమని జనగామ డిసి పి రాజమహేంద్ర నాయక్ అన్నారు. పోలీస్‌అమరుల వారోత్సవాల్లో భాగంగా వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు వరంగల్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పాలకుర్తి పోలీసుల సహకారంతో శనివారం మండలంలోని శివంగార్డెన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని జనగామ డీసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మా ట్లాడుతూ పోలీసు అమరుల స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలతో కొట్టుమిట్టాడే వ్యక్తులకు రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రాణాలను రక్షించేందుకు దోహదపడుతుందని తెలిపారు. తల సేమియా, రక్తహీనతతో బాధపడే వారికి యువకులు చేస్తున్న రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రమాదాల్లో ప్రజలను కాపాడేందుకు రక్తాన్నిదానం చేసేందుకు హాజరైన 75 మంది యువకులను డీసీపీ అభినందించారు. రక్తదానం వధా కాదని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాణదానంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, జనగామ ఏసీపీలు అంబటి నరసయ్య, పార్థసారథి, పాలకుర్తి, వర్ధన్నపేట సిఐలు గట్ల మహేందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, జఫర్గడ్, వర్ధన్నపేట సెకండ్, ఎస్సైలు దూలం పవన్‌కుమార్,ఎం లింగారెడ్డి, రాజు, సజన్‌కుమార్, రామ్ చరణ్, రాజు, రెడ్ క్రాస్ వైద్యులు డాక్టర్ కిషన్‌రావు, శ్రీనివాస్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయుడు ముచ్చ రాజిరెడ్డి



నవతెలంగాణ-జనగామ
విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఆదర్శ ఉపాధ్యాయునిగా రాణించి ప్రధానోపాధ్యాయునిగా పరిపాలనలో ఉత్తమ సారథిగా గుర్తింపు పొంది ఉద్యోగ విరమణ చేస్తున్న దేశాయి తండా యూపీఎస్ హెచ్‌ఎం ముచ్చ రాజిరెడ్డి అభినందనీయులని వక్తలు కొనియాడారు. ముచ్చ రాజిరెడ్డి ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సభ శనివారం చిల్పూర్ మండలంలోని దేశాయితండా పాఠశాల ప్రాంగణంలో ఇన్చార్జి హెచ్‌ఎం తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అతిథులు ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజిరెడ్డి దంపతుల సేవానిరతిని కొనియాడుతూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం నరసింహారెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ కన్నా పరశురాములు, జిల్లా చైర్మన్లు పి.హరికిషన్‌రెడ్డి, విటి.శ్రీనివాస్, ఆమంచ మధుసూదన్, ఉపాధ్యాయులు మమత, నర్సింహయ్య, వైడూర్య, మంజుల, అంగన్వాడీ టీచరు మాధవి, విద్యార్థులు అభిలాష్, అశ్విని,శివాని తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా రూ.70వేల విలువ కలిగిన విద్యార్థులకు స్కూల్ డ్రెస్ లు, పాఠశాలకు ప్రింటర్ రాజిరెడ్డి దంపతులు వితరణ చేసారు.

పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ
ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండా పోరాటాల ద్వారానే అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి రామావత్ మీట్యనాయక్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయడంలో విఫలం అవుతున్నాయని అన్నారు. హామీలు అమలు చేసే వరకు సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు కానీ, అదిపూర్తిస్థాయిలోఅమలు కాలేదు అన్నారు. శరతులు లేకుండా ప్రతి రైతుకి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుభరోసా సంవత్సరానికి రూ.15వేలు ఎకరాకి ఇస్తామని చెప్పి ఆ రు నెలలు అయిపోయిన రైతులు పండించిన పంటను అమ్ముకుంటున్న దశకు వచ్చిన కూడా ఇప్పటివరకు రైతుల ఖాతాలలో డబ్బులు వేసిన పాపాన పోలేదు అన్నారు. అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు జ్యోతి ఇవేమీ అమలు జరపకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో ప్రజాసమస్యలు ఏమి లేవన్నట్టుగా కేవలం హైదరాబాద్ చుట్టూ మూసి హైడ్రా పేరుతో ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు అని విమర్శించారు. ఇది ప్రజలను పక్కదారి పట్టించడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకి సంవత్సరం లోపే విశ్వాసం పోయిందన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందనిఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లోని బెల్టుషాపులలో విచ్చలవిడిగా మందులు అమ్ముతున్నారన్నారు. ప్రజలని ఆర్థిక ఆర్థికంగా బలహీన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో రైతులు పండించిన పంట చేతికి వచ్చింది కానీ ఇప్పటికీ వడ్ల కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ధాన్యం కొనుగోలు చేపట్టడం లేదన్నారు.

రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు. గ్రామంలో భూ సమస్యలు పంచాయితీల పేరుతో గ్రామంలో కొంతమంది అవకాశవాద మోసగాళ్లు పేద ప్రజల పంచాయితీలను ఆసరాగా చేసుకుని అడ్వాన్సుల పేరుతో లక్షల్లో డబ్బులు వసూలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారని అలాంటి వారిపై ప్రభుత్వం చొరవ తీసుకొని చట్టరీత్యా చర్య తీసుకో వాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఎర్రజెండా పక్షాన ప్రజల కోసం ప్రజల తరఫున పోరాడుతామని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరఇవ్వాలని,ఫర్టిలైజర్ ఎరువులపై ధరలు తగ్గించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికైనా పై ప్రజా సమస్యలు అన్ని పరిష్కరించి ప్రజలని ఆదుకోవాలని అన్నారు. లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వం పై ఉద్యమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, మండల కార్యదర్శి బోడ నరేందర్, జిల్లా కమిటీ సభ్యులు పోతుకనూరి ఉపేందర్, బోడ రాములు, గుండెలు రాజు, కన్నెబోయిన బాలరాజు, బండిరాజుల శ్రీరాములు, సాంబరాజు దుర్గ ప్రసాద్, తాండ్ర ఆనందం, భూక్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్



నవతెలంగాణ-జఫర్‌గడ్
ప్రభుత్వ పాఠశాలను, విద్యారంగం కోసం నిరంతరం కృషి చేస్తున్న టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా మండలం లోని తిమ్మంపేట, ఉప్పుగల్ ,కూనూరు, తిడుగు, జఫర్ గఢ్ ,తమ్మడపల్లి(జి), హిమ్మత్‌నగర్,కేజీబీవీ, మోడల్ స్కూల్, పాఠశాలలను సందర్శించి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు. మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఈ పర్యాయం కూడా సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నే యూటీఎఫ్ బలపరుస్తూ పోటీలో నిలిపిందన్నారు. గత ఆరేళ్లపదవీకాలంలో నర్సిరెడ్డి ప్రభుత్వ విద్యా రంగ సంక్షేమానికి ప్రభుత్వాలకు అనేక సూచనలు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన విద్యా విధానం కాషాయీకరణకు దారి తీస్తోందని దీన్ని టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని అన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల సంక్షేమం కోసం తనదైన శైలిలో నర్సిరెడ్డి కృ చేసి అనేక ఫలితాలు సాధించారన్నారు. ఇదే క్రమంలో గత డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ విద్యారంగ సంక్షేమ కోసం ఈ ప్రభుత్వానికి నర్సిరెడ్డి ఇచ్చిన సూచనల మేరకు ఈ విద్యా సంవత్సరం జూన్ నుండి ఎంతో వేగంగా అనేక మార్పులు జరిగాయని అన్నారు. జూన్ నెలలో మల్టీ జోన్ 2లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు, రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ బదిలీలు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు, డీఎస్సీ ద్వారానూతన ఉపాధ్యాయుల నియామకాలు ఇవన్నీ నర్సిరెడ్డి కృషి వల్ల త్వరితగతిన జరిగాయని అన్నారు. సామాజిక న్యాయం కోసం విద్యార్థుల వికాసంకోసం నర్సిరెడ్డిని గెలిపించుకోవడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. ఈ ప్రచారం లో సంఘ జనగామ జిల్లా కార్యదర్శులు కందుల శ్రీనివాస్, చిక్కుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీను కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



నవతెలంగాణ-పాలకుర్తి
ఎస్ఐ, సిఐల నిర్లక్ష్యం వల్ల పోలీస్ స్టేషన్లో పెట్రోలు పోసుకొని ఆత్మహత్య చేసుకున్న లకావత్ శ్రీను కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని బీఆర్ఎస్ శాసనమండలి పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న మండలంలోని కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లాకావత్ శ్రీను చిత్రపటానికి మేకల తండాలో గల ఆయన స్వగృహంలో పూలమాల వేసి, నివాళులు అర్పించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శ్రీను కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం ధరావతు యాకూబ్ నాయక్ అధ్యక్షతన జరిగిన శ్రీను సంతాప సభలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, డాక్టర్ తాటికొండ రాజయ్య లతో కలిసి మధుసూదనాచారి మాట్లాడుతూ శ్రీను ఆత్మహత్య చేసుకోవడం పోలీసుల నిర్లక్ష్యమే కారణమని అన్నారు.ఎస్సై, సీఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీను కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అనంతరం పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ను కలిసి శ్రీను హంతకులను శిక్షించి, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ధరవత్ మోహన్ గాంధీ నాయక్, గుగులోతు రాజేష్ నాయక్, జరుపుల బాలు నాయక్, ధరావత్ రామ్ సింగ్ నాయక్, లకావత్ నాగరాజు నాయక్, బానోతు మహేందర్ నాయక్, లకావత్ వెంకట్‌నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పల్ల సుందర్ రామిరెడ్డి లావుడియా దేవేందర్ నాయక్ లతోపాటు నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే శవ రాజకీయాలు : కాంగ్రెస్



నవతెలంగాణ-పాలకుర్తి
రాజకీయ లబ్ధి కోసమే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రాజకీయాలకు పాల్పడుతున్నాడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారా యణ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తో కలిసి మాట్లాడుతూ 2023 నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఎర్రబెల్లి దయాకర్ రావుకు చరమగీతం పాడిన తీరు మారలేదని విమర్శించారు. ఉనికిని కాపాడుకునేందుకే ఎర్రబెల్లి ఆరాటపడుచు శ్రీను ఆత్మహత్యను రాజకీయం చేస్తూ శవ రాజకీయాలకు పాల్పడుచున్నాడని విమర్శించారు. 2023అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు ఐక్యంగా ఉండి ఓడించారనే కుట్రతో గిరిజనులను విచ్ఛిన్నం చేసి వారి మధ్య గొడవలకు ఆద్యం పోస్తున్నాడని అన్నారు. లాకావత్ శ్రీను ఆత్మహత్య వెనుకాల ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రోత్సలం ఉందని, బిఆర్ఎస్‌నాయకులు బహిరంగంగా దాడులు చేయడంతో మనోవేదనతో శ్రీను ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. శ్రీను ఆత్మహత్యకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ సభ్యులు గంగు కష్ణమూర్తి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, బండిపెళ్లిమనమ్మ, మాదాసు హరీష్, బైకానీ ఐలేష్ యాదవ్, గాదపాక భాస్కర్, జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, చంద్రు నాయక్, మంగ్యా నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేత..



నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూర్ రూరల్

మండల పరిధిలోని అమర్ సింగ్‌తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తండా రైతులు శనివారం తొరూరు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి వినతిపత్రం అందజేశారు. తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యానాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి అమర్ సింగ్ తండా గ్రామపంచాయతీ రైతులకు జరుగుతున్న ఇబ్బంది తెలుపుతూ తండా అభివృద్ధి పనుల గురించి, గ్రామంలో ఉన్న రైతులు వడ్లను అమ్ముకోవడానికి దృష్టిలో ఉంచుకొని అమర్ సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఐకెపి సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డిని కోరారు. అనంతరం ఐకేపీ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో సురేష్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆపావతు గోపి, సురేందర్, జాటోతు నవీన్, నరేష్ మోహన్, భూక్య రమేష్, రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమస్యల సాధనకై పోరాడుదాం

యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్య

తొర్రూరు మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-తొర్రూరు

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమస్యలను సంఘటితంగా ఉండి సాధించు కుందామని తెలంగాణ గ్రామపం చాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులందరూ సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నకరకంటి మధు, ఉపాధ్యక్షులుగా సంకినేని ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా బానోతు యాకన్న, కోశాధికారిగా ధర్మారపు శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా దంతాలపల్లి నరసయ్య, మంద రమేష్, మహిళా కన్వీనర్‌గా ధర్మారపు వెంకటమ్మలను నియమించినట్లు తెలిపారు. ఈసమావేశంలో సీఐటీయూ తొర్రూరు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మికులు జి.వెంకన్న, డి.మహేందర్ ఎం.బాలకష్ణ, మంద యాకన్న, బండ యాకన్న, ధర్మారపు వెంకటమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడి..

ఏపీవో రజినికి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్ వరకు వందలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈసందర్భంగా మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు మొండిచేయి చూపిందని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ కూడా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థులతో కలుపుకొని భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు వేణు, మహేష్, సురేష్ వెంకటేష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాకుండా విద్యార్థి వ్యతిరేక పాలన కొనసాగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ సూర్యప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.8000 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్, మండల నాయకులు వంష్య, వరుణ్, అఖిల, మమత, మోహన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఎండీ అమీర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా తొర్రూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సాల్కర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న సాల్కర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ, మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ:



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మరిపెడ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ తహసిల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి ఆయన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ డి.సైదులుకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం జ్యోతిబసు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.8200 కోట్ల స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మెల్యే, మంత్రుల కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్, నాయకులు శరత్, మనోజ్, మనిషా, సజన, వైష్ణవి, స్పందన, మురళి, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ యూనియన్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ నెల్లికుదురు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఆయూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు దుబార్ల సాయిలు, దర్శనం రవిల అధ్యక్షతన శనివారం సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ మండల కమిటీ అధ్యక్షునిగా మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన కారోబార్ బండారి రాములు, ఉపాధ్యక్షులుగా శీవర్ల పిచ్చయ్య, మునిజంపల్లి యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా గుగులోతు సునీల్, సహాయ కార్యదర్శిగా గుండెపాక నరసయ్య, నాలం వెంకన్న, ట్రెజరీగా గువ్వా శ్రీనివాస్, గౌరవ సలహాదారుడిగా కారణాల రవి, యాక సాయిలు, రామగిరి ఉప్పలయ్య పదిమందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కొంతకాలంగా మండల అధ్యక్షుడిగా దర్శనం రవి పదవి బాధ్యతలు చేసి నేడు తొలగినందున అతనికి శాలువాతో ఘనంగా యూనియన్ నాయకులు సన్మానించారు. నూతన అధ్యక్షుడు బండారి రాములు, ప్రధాన కార్యదర్శి గుగులోతు సునీల్‌లు మాట్లాడుతూ యూనియన్ నాయకులకు ఏ సమస్య వచ్చినా తమ సమస్యగా భావించి వెంటనే ఆ గ్రామానికి చేరుకొని మన సంఘం సభ్యులతో సహకారం తీసుకొని సమస్యను పూర్తయ్యేవరకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి బాలిక మృతి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్/తొర్రూర్

వైద్యం వికటించి బాలిక మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం ఏనేకుంట తండా గ్రామ పంచాయతీకి చెందిన భానోత్ ఐశ్వర్య(16) తండ్రి రమేష్ బాలిక గత పది రోజుల నుండి తీవ్రమైన జ్వరం రావడంతో మొదట వెలిశాల గ్రామంలో ఆర్ఎంపీ వద్ద వైద్యం చేయించుకున్నప్పటికీ నయం కాకపోవడంతో శుక్రవారం శుక్రవారం అరిపిరాలలో చెన్న సారయ్య అనే ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించుకోగా తక్కువ కాకపోవడంతో వారి తల్లిదండ్రులు మెరుగైన వైద్యం కోసం తొర్రూర్‌కు తీసుకురాగా మార్గమధ్యంలో రాత్రి 8 గంటల సమయంలో మృతి చెందిందని మృతురాలి తండ్రి బానోతు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తను కాపాడుకుంటాం



కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను ఎంత కష్టం వచ్చినా కాపాడుకుంటామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ కోడి చింతల రాజుతో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం గ్రామాలలో ఎంతో కష్టపడ్డారని వారికి ఎలాంటి సమస్య వచ్చినా నేను వారిని కాపాడుకుంటానన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 96 మందికి అందిస్తున్నామని తెలిపారు. ఆడపిల్ల పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం రూ.లక్ష 116 అందిస్తుందన్నారు. నేను గ్రామాలలో తిరిగానని ప్రతి కార్యకర్త ఎంత కష్టపడ్డారో చూసానని వారిని ఖచ్చితంగా కాపాడుకుంటామన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కోడి చింతల రాజు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

సమాజ సేవ చేయాలంటే మహా సంకల్పం ఉండాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

వివేకానంద యువజన సంఘం ఆడిటోరియం నిర్మాణం పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-తొర్రూరు

సమాజ సేవ చేయాలంటే మహాసంకల్పం అవసరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని 11వ వార్డులో రూ.20 లక్షల టీయూఎఫ్ ఐడీసీ నిధులతో నిర్మించనున్న వివేకానంద యువజన సంఘం ఆడిటోరియం నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. స్వామి వివేకానందుని ఆశయాలకు అనుగుణంగా స్థానిక వివేకానంద యువజన సంఘం కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినం దనీయమన్నారు. ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేసేందుకు హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి, ఝాన్సీరెడ్డి దంపతులు చేసిన సేవా కార్యక్రమాలు నాందిగా నిలిచాయని, ఆ స్ఫూర్తితోనే రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలకు మా కుటుంబ నిబద్ధత తెలుసునన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తామని, ఎక్కడా విమర్శలకు తావు లేదన్నారు.



ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, సంఘ మాజీ అధ్యక్షులు వజినెపల్లి అనిల్‌కుమార్, కుర్ర శ్రీనివాస్, గట్టు కమలాకర్, ప్రతినిధులు విద్యాల వెంకటరమణ తంగెళ్లపల్లి వెంకటేశ్వర్లు, ఇమ్మడి రాంబాబు, అల్లాడి హీరాధర్, తేరాల సోమన్న, బుద్ధ శేఖర్, అజయ్, కౌన్సిలర్లు బిజ్జల అనిల్, దొంగరి శంకర్, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, తూనం శ్రవణ్, రాజేష్‌యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు, పాల్గొన్నారు.

మైత్రి అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలి

మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైత్రి భవన నిర్మాణానికి టీయ



ఎఫ్ఐడీసీ నుండి రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భవన నిర్మాణానికి ఇంకా కావాల్సిన నిధులు కేటాయిస్తామన్నారు. మైత్రి ఆధ్వర్యంలో చేసిన సేవలు అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గడల శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షుడు జినుగ విప్లవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లి కపాల్, కోశాధికారి వి.సురేష్, గౌరవ సలహాదారులు తీగల కృష్ణారెడ్డి, కుర్ర శ్రీనివాస్, కె.సంపత్‌రెడ్డి, వ్యవస్థాపక సభ్యులు సోమ రాజశేఖర్, గజ్జల ఉపేంద్ర చారి, దొంగరి శంకర్, కృపాకర్‌రాజు, కేశెట్టి ప్రవీణ్, దేవేందర్, తుమ్మల మల్లేశం, జనార్దన్, అక్కిర శంకర్, శివకుమార్, యాదవరెడ్డి, పులిగుజ్జ రవి, కాంగ్రెస్ నాయకులు హమ్యానాయక్, విజయపాల్‌రెడ్డి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం



సీపీఐ(ఎం) 9వ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సోమయ్య, జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-బయ్యారం:

ప్రజల సొమ్మును, దేశ సంపదను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బొందలపాటి ప్రసాద్‌రావునగర్‌లో సీతారాం ఏచూరి ప్రాంగణం నందు ఎస్.చంటి, విజయ, వెంకన్న అధ్యక్ష వర్గంగా తొమ్మిదవ మండల మహాసభ జరిగింది. ఈమహాసభలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనవంతులకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదల పొట్టలు కొడుతున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ శక్తులు అధికారంలో ఉండటం వలన ఇతర మతాలపై, మైనార్టీలపై రోజురోజుకు దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని విమర్శించారు. పెట్టుబడిదారి అనుకూల ఆర్థిక విధానాలను అమలుపరుస్తూ బిజెపి దేశాన్ని అదోగతి పాలు చేస్తుందని, రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు పరచకుండా వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి 'హైడ్రా' లాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు పరచకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈమహాసభల ప్రారంభ సూచికగా ప్రాంగణంలో పార్టీ సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈమహాసభలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, కుంట ఉపేందర్, కందునూరి శ్రీను, గార్ల మండల కార్యదర్శి సత్యవతి, మండల కార్యదర్శి నంబూరి మధు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి..

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపురం, హరిపిరాల గ్రామాలలోని పెద్దచెరువులో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధికారులతో కలిసి ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధియే ధ్యేయంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా



ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అమ్మాపురం పెద్ద చెరువులో 50వేల చేప పిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుం టుందని సంక్షేమ పథకాలు, నామినేటెడ్ పదవుల సందర్భంలో కూడా ముదిరాజ్‌లకు సముచితస్థానం కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుప తిరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షులు సంచు సంతోష్, సీనియర్ నాయ కులు కేతిరెడ్డినిరంజన్ రెడ్డి, డైరెకర్ అచ్చిరెడ్డి, తొర్రూ రు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షులు జగన్, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు దొనక ఉప్పలయ్య, ముద్దం విక్రమ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముద్దం మహబూబ్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తమర విశ్వేశ్వరరావు, మత్స్యశాఖ అధికారులు, మత్స్య సహకార సంఘం సొసైటీ ప్రతినిధులు కొత్తూరు రమేష్, గుంటుక భిక్షం, ముత్తయ్య, నారాయణ, కాగు సాయిలు, గుం టక వెంకన్న స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ -కురవి

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వృద్ధులు, వికలాంగులకు వారి నివాసాలకు వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ అంబటి వీరభద్రం గౌడ్ అన్నారు. శనివారం నల్లెల్ల గ్రామం అయన నివాసంలో కురవి.సీరోలు మండలం లోని పలుగ్రామాల లబ్ధిదారులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రానాయక్ అదేశాల మేరకు 33 మంది లబ్ధిదారులకు రూ.13.95.500 ల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు, జెర్రిపోతుల మహేష్, ఇస్లావత్ సుధాకర్, యూత్ నాయకులు కొర్ని అనిల్, దయ్యాల శ్రీధర్, గాండ్ల సతీష్ పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పెసరి శివ నియామకం..



నవతెలంగాణ-గూడూరు

గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన పెసరి శివను నియమి స్తు న్నట్లు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. మండల కేంద్ర ంలో పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఉపా ధ్యక్ష లుగా నియమి తులైన పెసరి శివ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పదవిని ఇప్పించేందుకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్‌రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, జిల్లా నాయకులు ఏపూరి రవీందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా లింగారెడ్డి, మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, యాకుబ్ పాషా, వేంశ్రీనివాస్‌రెడ్డి గూడూరు మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్‌నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.

సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శిగా సత్యవతి ఎన్నిక



నవతెలంగాణ-గార్ల:

సీపీఐ(ఎం) పార్టీ మండల నూతన కార్యదర్శిగా సత్యవతి ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక వర్తక సంఘం భవనంలో సీతారాం ఏచూరినగర్, సూర్జపు సావిత్రమ్మ ప్రాంగణంలో జరిగిన ఆపార్టీ 9వ మండల కార్యదర్శిగా అలువాల సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యమ ప్రస్థానం..

నూతన కార్యదర్శిగా ఎన్నికైన అలువాల సత్యవతి గార్లలో పుట్ట కోట బజార్‌లో 1983లో ప్రజానాట్యమండలిలో కళకారుణిగా ఉద్యమ ప్రస్థానం మొదలు కాగా పార్టీ సభ్యులుగా ఉన్న తన తండ్రి కృష్ణమూర్తి బతుకుదెరువు కోసం ఖమ్మం వెళ్ళగా 1985లో ఐద్వా ఖమ్మం పట్టణ కమిటీ సభ్యురాలిగా, ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా పని చేశారు. 1998లో పాండురంగాపురం లో పార్టీ సభ్యత్వం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యురాలుగా, ఖానాపురం హవేలీలో పూర్తి కాలం కార్యకర్తగా పని చేశారు. మరలా సొంత మండలానికి వచ్చి ఐద్వా మండల కార్యదర్శిగా, ఇల్లందు డివిజన్ అధ్యక్షులు గా, సీపీఐ(ఎం) ఇల్లందు డివిజన్ కమిటీ సభ్యురాలుగా, మేజర్ పంచాయితీ 7వ వార్డు సభ్యురాలుగా సీపీఐ(ఎం) నుండి గెలిచారు. ఇటు తండ్రి కుటుంబం, అటు అత్త సుభద్రమ్మ కుటుంబం కమ్యూనిస్టు పార్టీలో పని చేశారు. 1983లో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కేవల్ నరసింహరావుచే ఆదర్శ వివాహం చేసుకున్న భర్త ఎ.రామకృష్ణ డీవైఎఫ్ ఐపీఎస్ఎం, సీపీఐ(ఎం) నాయకులుగా కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ సత్యవతికి తోడ్పాటును అందిస్తున్నారు. సీపీఐ(ఎం) మండల మొదటి తరం నాయకురాలు అలువాల సుభద్రమ్మ వారసురాలుగా ఉద్యమంలో పని చేస్తున్న సత్యవతి ప్రస్తుతం ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా పని చేస్తూ నూతన మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ఎస్పీని కలిసిన డీటీవో భద్రునాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బానోతు భద్రు నాయక్ ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు శని వారం ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా రోడ్డు భద్రతా వారోత్సవాలపై చర్చించారు. ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

రైతులు నివారణ చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

రైతులు వరి పంట పొలాలలో సుడిదోమ బారిన పడకుండా నివారణ చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్త మాలతి అన్నారు. శనివారం మండలంలోని గుంటూరు గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. వరిలో సుడిదోమ రాకుండా ఖాళీ బాటలు ఏర్పాటు చేసుకోవాలని, సస్యరక్షణ చర్యల్లో భాగంగా మెట్రో జీన్ అనే మందును ఎకరానికి 120 గ్రాములు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త క్రాంతి కుమార్, మరిపెడ ఏడీఏ విజయ్‌చంద్ర, ఏవో భాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు సీడ్స్ సంధ్య వరి వంగడంపై క్షేత్ర ప్రదర్శన



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని లడాయిగడ్డ గ్రామానికి చెందిన కుస వెంకటయ్య అనే రైతు పొలంలో వేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం పై నూజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనకు హాజరైన ఎఎస్ఎం మురళీమోహన్ మాట్లాడుతూ రైతు వేసిన సంధ్య వరి వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. సంధ్య వరి వంగడం ఎటువంటి తెగుళ్ళకైనా తట్టుకుంటుందని, ఇతర రకాలతో పోల్చుకుంటే సంధ్య వరి వంగడం ఒక్క గొలుసుకు 450 గింజలు కలిగి ఉంటుందని అధిక బరువును కలిగి ఉంటుందన్నారు. నూజివీడు సీడ్స్ కంపెనీ గత 50 సంవత్సరాల నుండి రైతులకు మేలైన విత్తనాలను వేసిన రైతులు అధిక లాభాలను పొందుతున్నారన్నారు. కావున రైతులు అధిక దిగుబడి పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి నాణ్యమైన మేలైన విత్తనాలతోనే సాధ్యమన్నారు. ఈరైతు క్షేత్ర ప్రదర్శనకు 150 మంది రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ లూనావత్ జగన్, కొత్తగూడ టీఎఫ్ఏ రాజ్ కూమార్, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పసుపు పంటను సందర్శించిన బీఎస్సీ అగ్రికల్చర్ ఆనర్స్ విద్యార్థులు



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం తాళ్ళపూసలపల్లి గ్రామంలో నూకల రఘునాథరెడ్డి, అభినవ రెడ్డి ఫౌండేషన్ సేంద్రియ సాగు శిక్షణ కేంద్రంలో జాతీయ అవార్డు గ్రహీత సోల్లెటి జైపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి పద్ధతిలో సాగు చేస్తున్న షెడ్‌నెట్‌లో బిందు సేద్యం కింద గోబ్యాక్ పద్ధతిలో ఎలాంటి మన్ను లేకుండా కోకోపీట్, వర్మి కంపోస్టులను వాడి సాగు చేయు మేఘాలయ నుండి తీసుకువచ్చిన లగూడం రకం పసుపు పంట, పాలిథిన్ మల్చింగ్ కింద్ర సాగు చేస్తున్న మిరప పంటలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వరంగల్- వ్యవసాయ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ (హనర్స్) నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు శనివారం సందర్శించారు. జైపాల్‌రెడ్డి, పెండెం వెంకన్నలు సేంద్రియ సాగు గురించి తెలియజేశారు. ఈసందర్భంగా విద్యార్థినిలు పి.అంజలి, బి.చరిత, బి.దీప్తి, ఎస్.జ్యోతి, వి.నందినిగంగోత్రి, పి.పూజిత తాము (రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్పీరియన్స్ ప్రోగ్రాం)లో భాగంగా టీంగా గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రోగ్రాం కి వెళ్ళిన చోటల్లా రైతులు సహకరిస్తునట్లు చెప్పారు .

సీఎం రిలీఫ్‌ఫండ్‌తో నిరుపేదలకు చేయూత

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందుతుందని అలాగే బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెళికట్టే గ్రామానికి చెందిన కొమ్ము శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందగా ముఖ్య మంత్రి సహాయనిధి నుండి రూ.15వేల ం చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, హమ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పూర్తి చేయాలి

- రైతు సంఘం సలహాదారు ప్రొఫెసర్ కూరపాటి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ లక్ష్మీపురంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం సలహాదారు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. నగరంలోని అబ్బనికుంటలో గల తెలంగాణ రైతుభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, సోమ రామ్మూర్తితో కలిసి ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడారు. రెండు లక్షల జనాభా గల వరంగల్ మహానగరంలో లక్ష్మీపురం పండ్ల కూరగాయలు క్రయవిక్రయాలకు గత 50ఏండ్లుగా తగిన సౌకర్యాలు లేవని అన్నారు. తెలంగాణ ప్రత్యేక ఏర్పడిన మార్కెట్ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అతి పెద్ద మార్కెట్ అని గొప్పలు చెప్పుకునే పాలకులు లక్ష్మీపురం మార్కెట్ ను అభివద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు ఓదెల రాజయ్య, ఊరటి అంశాల్‌రెడ్డి, అయిత నగేష్, బొల్లు ఎల్లయ్య రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రజాసంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మామిళ్ల చెన్నయ్య, మహిళా నాయకురాలు రాయపల్లి స్వప్నతో పాటు స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ అన్నారు. డిఆర్‌డిఓ కౌసల్యాదేవి ఆధ్వర్యంలో మండలంలో అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పప్పుతో పాటు మునగాకును జోడించి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా సరళ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో వారంలో రెండు సార్లు మధ్యాహ్న భోజనంలో పప్పు, మునగాకును కలిపి వడ్డించాల్సిందిగా సూచించారు. మధ్యాహ్న భోజనంలో పప్పుతో పాటు మునగాకును జోడించడం ద్వారా అధిక స్థాయిలో కాల్షియం, ఐరన్, సి విటమిన్, పోలిక్ ఆసిడ్స్, పుష్కలంగా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీసీలు మంజుల, శ్రీలత, మాణిక్యం, సుజాత, వివో ఏలు రమేష్, లత, రమ, ఆమని, స్వరూప, అనిత పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ గీసుగొండ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. గీసుకొండ మండలం కొనయమాకుల గ్రామంలో శనివారం తెలంగాణ రైతు సంఘం గీసుకొండ మండల కమిటీ సమావేశం బరుపటి రవీందర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నేటికీ 75శాతం మందికి ఉపాధినిస్తున్న వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టివేయబడిందని అన్నారు. మారుతున్న సాంకేతిక, నాగరిక విలువలకు తగిన విధంగా వ్యవసాయ రంగాన్ని చేయడంలో ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా, నిర్మాణాత్మకంగా పని చేయడంలో చిత్తశుద్ధి చూపలేక పోయిన కారణంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కూడా నష్టాల్లోనే మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఊరటి అంశాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వజ్ర రాజు, జిల్లా కమిటీ సభ్యులు మోకిడి పేరయ్య, మండల కమిటీ సభ్యులు రామారావు, సాంబశివరావు, రాజు, బిల్లా హేమంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భగవద్గీత సారాన్ని తెలుసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

హైందవ సంస్కృతిని కాపాడుకుంటూ విద్యార్థి దశ నుండే భగవద్గీత సారమును తెలుసుకొని భగవంతుని పట్ల జ్ఞాన సంపన్నులు కావాలని పెద్దకోర్పోల్ మాజీ ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి విద్యార్థులకు సూచించారు. మండలం పెద్దకోర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిరుమల, తిరుపతి దేవస్థానం అందించిన భగవద్గీత గ్రంథాలను గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, గ్రామీణ వైద్యులు బక్కి శంకర్, హనుమాన్ భక్తులు పెండ్యాల పెరుమాండ్లస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత సారమునను సరించి కర్మయోగము, భక్తి యోగము, జ్ఞాన యోగము అనే మూడు జీవన మార్గాలు భగవంతుని తత్వము, ఆత్మ, స్వరూపము ముఖ్యంశాలన్నారు. భగవద్గీత గురించి ఎందరో పండితులు, సామాన్యులు, ఔత్సాహికులు అర్థాలు, అంతరార్థాలు, సందేహాలు విశేషాలను వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యోగ గురువులు పోశెట్టి శ్రీనివాసులు, తండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా హీనమైన నేరం

నవతెలంగాణ-కాశిబుగ్గ

మానవ అక్రమ రవాణా ఒక హీనమైన నేరమని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకన్న అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో సుమారు 300మంది విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ వెంకన్న మాట్లాడుతూ బాలికలు మహిళలపై జరుగుతున్న మానవ, అవయవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్, లైంగిక వేధింపులు, చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్, తదితర అంశాలపై 1098.100.1930టోల్ ఫ్రీ నెంబర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వసుధ శ్రీనివాస్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ పరికరాలకు మరమ్మతు చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎలక్ట్రికల్ పరికరాల మరమతులపై దృష్టి సారించాలని. మిషన్ భగీరథ ఇంట్రా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.శిక్షణ కార్యక్రమంలో చివరి రోజున సింగిల్ ఫేజ్-3 ఫేజ్ మోటర్లు, పానల్ బోర్డ్, ఎలక్ట్రికల్ పరికరాల మరమ్మతుల నిర్వహణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నల్లా శ్రీవాణి, ఇంట్రా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రణధీర్, గ్రిడ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి

పంచాయితీ కార్యదర్శి ధర్మేందర్

నవతెలంగాణ-నల్లబెల్లి

గ్రామపంచాయతీలలో ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి గ్రామ అభివద్ధికి సహకరించాలని నల్లబెల్లి పంచాయితీ కార్యదర్శి ధర్మేందర్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను బిల్లులతో పాటు ప్రస్తుతం గడుస్తున్నా సంవత్సరానికి సంబంధించిన బిల్లులు సైతం చెల్లించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామపంచాయతీ పన్నులు సకాలంలో కట్టకపోవడంతో గ్రామాల అభివృద్ధి పనులు సకాలంలో చేయలేకపోతున్నామని అన్నారు. ప్రభుత్వం అందించాల్సిన నిధులు విడుదల కాకపోవడం మరోపక్క ఇంటి పనులు బకాయి ఉండడం చేత గ్రామంలో పనులు చేయలేకపోతున్నామని, ప్రతి ఒక్కరూ సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడగలరని కోరారు.

ధర్మ యుద్ధ మహాసభకు బయలుదేరిన మాదిగ జాక్

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ హంటర్ రోడ్‌లోని డి కన్వెన్షన్ హాల్ శనివారం జరిగే ధర్మ యుద్ధ మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీలకు అతీతంగా మాదిగ, మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జంగిలి బాబు, వంగాల రవీందర్, జిల్లా ధర్మయ్య, చిన్నపాక శ్రీనివాస్, వల్లందాస్ వెంకన్న, జిల్లా శ్రీనివాస్, తాటికాల నరసయ్య, బోట్ల మధు, గడ్డం ఉదయ్, నరకుడు రవీందర్, రాపాక నాగయ్య, జంగిలి భాస్కర్, వర్షం దుర్గ స్వామి, చల్ల వెంకన్న, కందికట్ల స్కైలాబ్ బాబు, చిన్నపాక శ్రీకాంత్, జంగిలి యాకయ్య వర్షం కుమార్, రాపాక యాకయ్య రాపాక రమేష్, బోట్ల వెంకన్న బొట్ల భాస్కర్, గిద్ద సారయ్య, రాపాక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను మానవతా దృక్పథంతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగులు, వయోవృద్ధుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి దివ్యాంగులు, వయోవృద్ధులు వివిధ రకాల సమస్యల పరిష్కారానికి మొత్తం (8) దరఖాస్తులు సమర్పించగా, అందులో 4 డీఆర్డీఓ, 3 సంక్షేమ శాఖ, 1 సివిల్ సప్లైస్ కు చెందిన ఫిర్యాదులను ఆయా శాఖలకు ఎండార్స్ చేస్తూ మానవతాదృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

అమలుకు నోచుకోని 'నో బ్యాగ్స్ డే'

నిబంధనలు మరిచిన ప్రైవేట్ పాఠశాలలు

ప్రభుత్వ పాఠశాలల్లో 'నామమాత్రం'గా అమలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



'నో బ్యాగ్స్ డే' విద్యార్థుల కోసం నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులపై అధిక బరువు ఉండకూడదనే ఉద్దేశ్యం తో ప్రతి నెలలో నాల్గవ శనివారం రోజున "నో బ్యాగ్స్ డే" అమలు చేయాలని పాఠశాల విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. మండలంలో 8ప్రైవేటు పాఠశాలలు 60ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు వుండగా ఇందులో ఏ ఒక్క పాఠశాలలో నో బ్యాగ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలలకు ఫీజుల మీద వున్న శ్రద్ధ, విద్యార్థులకు ఉపయోగపడే' నో బ్యాగ్స్ డే"లాంటి కార్యక్రమాలు ప్రైవేటు పాఠశాలలు చేపట్టాలని తల్లి దండ్రులు కోరుతున్నారు. విద్యార్థులపై ఒత్తిడి, బ్యాగుల భారాన్ని తగ్గించడంలో భాగంగా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ (ఎస్‌సిఈఆర్‌టీ) 1 నుండి 10 తరగతి విద్యార్థుల కోసం 28రకాలైన కార్యక్రమాలు వుంటాయి. వీటిలో పాఠశాల వీలును బట్టి ఏదైనా ఒక కార్యక్రమం నిర్వహించాలి. మండలంలో 8ప్రైవేటు పాఠశాలలు, 60ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో నో బ్యాగ్స్ డేను నిర్వహిస్తుండగా, ప్రైవేట్ పాఠశాలలో మాత్రం "నో బాగ్స్‌డే"ని నిర్వహించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులపై ఒత్తిడి, బ్యాగుల భారాన్ని తగ్గించడంలో భాగంగా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్‌కు చెందిన స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ (ఎస్‌సిఈఆర్‌టీ) 1 నుండి 10 తరగతి విద్యార్థుల కోసం 28 రకాలైన కార్యక్రమాలు వుంటాయి, వీటిలో పాఠశాల వీలును బట్టి ఏదైనా ఒక కార్యక్రమం నిర్వహించాలి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం కొన్ని చోట్ల మాత్రమే నో బ్యాగ్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నాయి.

ఆదివాసీ ఎరుకల జాతికి అన్యాయం

- రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాజ్యాంగం అమలైన నాటి నుండి నేటి వరకు ఆదివాసి ఎరుకల జాతి అడుగడుగునా అన్యాయానికి గురవుతుందని ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు. రాష్ట్రంలోని ఎరుకల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8లక్షల జనాభా కలిగిన ఎరుకల జాతి సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అత్యంత వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర గిరిజనులకు అందినట్లుగా రాజ్యాంగ ఫలాలు ఆదివాసి ఎరుకల జాతికి



అందడం లేదన్నారు. తమ హక్కుల సాధన కోసం అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఎరుకల జాతికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత, భాస్కర్, ఎరుకల హక్కుల సంఘం ప్రతినిధులు ఓని సదానందం, పల్లకొండ ప్రభాకర్, పులి చేరు సారయ్య, దుగ్యాల రాము, పల్లకొండ హరిబాబు, పులిచేరు వేణు, ఓని సురేష్, రాయపురం సాంబశివ, పల్లకొండ బిక్షపతి, సురేష్, సారంగం, వినోద్, గోపి, శ్రీను, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాలలో కన్న రక్తదానం మిన్న

పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పూజ

నవతెలంగాణ-వరంగల్

అన్ని దానాలలో కన్నా రక్తదానం మిన్న అని పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పూజా అన్నారు. వరంగల్ మామునూర్ పోలీసు శిక్షణ కళాశాలలో శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా 40మంది పోలీస్ అధికారులు, సిబ్బంది కలసి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిటిసి ప్రిన్సిపాల్ పూజా హాజరై మాట్లాడారు ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేలా ముందుకు రావాలని అన్నారు. ప్రాణపాయ స్థితిలో ఉన్న వారు రక్తం సకాలంలో



అందక చాలా మంది తనువు చాలించారని అన్నారు. అందువల్ల రక్తందానం చేయడం వల్ల ఒకరి ప్రాణాన్ని కాపాడిన వాళ్లం అవుతామని అన్నారు. రక్తదానం చేసిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి, బ్లడ్ బ్యాంక్ డాక్టర్ ఆశదేవి, డీఎస్పీ రవీందర్, రమేష్, ఆర్ఐ, చంద్రశేఖర్, మహేష్, ఏఎల్ఐ మహేందర్, ఏఆర్ఎస్ఐ సంజీవ, ఏడీఐ, కె.శ్రీకాంత్, బెన్సన్, ఎల్. ప్రసాద్ నరేందర్, భారత్, నాగరాజు, పీఆర్వో రామాచారి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పెండ్యాల సుమన్ మరణించగా శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోట్ల కొమరమ్మ (డీలర్) ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. వారితో పాటు పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్, సొసైటీ డైరెక్టర్లు జూలపల్లి గంగాధర్ రావు, చీదురు కిష్టయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సునీల్ రావు, సురేందర్ రావు, అజయ్ రావు, బోట్ల వీరస్వామి, కంటెం సుధాకర్, వంగసాయి, బుద్దె కుమారస్వామి, జగన్, శంకర్, నరసయ్య బోట్ల వెంకన్న, కనకరాజు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని పెండ్యాల సుమన్ శనివారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వర్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ బోట్ల కిష్టయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సముద్రాల రాజన్న, నాగుల బాబు, చిదురు తిరుపతి, మాచవరం రమేశ్, నీరటి సదానందం, చిన్నపెల్లి దేవేందర్, జంగ వీరమల్లు, నీరటి ఉపేందర్, యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ గ్రేటర్ వరంగల్ అధికార ప్రతినిధి గారే జయరాజ్ సోదరుడు గారే కమలాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం రాయపర్తి మండలం లోని పెరికవేడు గ్రామంలో ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉచ్చత శ్రీకాంత్, స్టేట్ ఈసీ మెంబర్ పాక శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ జనరల్ సెక్రెటరీ కోమండ్ల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ప్రచార కార్యదర్శి వీసంపల్లి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 12న వడ్లకొండకు చెందిన తొర్రూర్ డిపో మెకానిక్ మల్యాల రవి రోడ్డు ప్రమాదంలో మతి చెందగా అతని కుటుంబానికి శనివారం తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి ఆదేశానుసారం డిపో ఉద్యోగులు శనివారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ విజయకుమార్,ఎల్ హెచ్ గోపాల్ రెడ్డి, ధనుంజయ, రత్నాకర్, బిఆర్ కుమార్, వెంకన్న వి. వెంకన్న, సిస్టం సూపర్వైజర్ రవీందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన బరిగేల కొమ్మాలు ఇటీవల మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితో పాటు సిలువేరు కుమారస్వామి, తూళ్ళ కుమారస్వామి, తుమ్మల రవీందర్, సుధాకర్, కొండేటి మహేందర్, కొండేటి శ్రీనివాస్, సిలువేరు రాజు, ఐత యాకాంతం, కరిమిల్ల సంపత్ రావు, చిమ్మని గోపి, రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఫిరంగి గడ్డకు చెందిన పూజరి లక్ష్మీ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు వృథా !

-మౌనముద్రలో అధికారులు

-గ్రామాలకు అందని శుద్ధిత తాగునీరు

-రోజులు గడుస్తున్న మరమ్మత్తులకు నోచుకోని ప్రధాన పైపులైను

-సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల వేడుకోలు

నవతెలంగాణ-ఖానాపురం



ప్రతి ఇంటికి శుద్ధమైన నీరు అందించడమే లక్ష్యంగా గత ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టింది. గ్రామ గ్రామాలకు శుద్ధ నీరు అందేలా పైపులైన్ మార్గాలను ఏర్పాటు చేసింది. పర్యవేక్షించి ప్రజలకు శుద్ధమైన మంచినీరు అందించవలసిన అధికారులు మౌనముద్రలో ఉన్నారని స్థానికుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. మండలం మీదుగా మహబూబాబాద్ జిల్లాకు వెళ్లే మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ మండల కేంద్ర శివారులో లీకేజీ కావడంతో ప్రజల గొంతులు తడపాల్సిన భగీరథ నీరు గత కొన్ని రోజులుగా వృథాగా పోతుంది. వృథాగా పోతున్న నీరు సైడ్ కాలువల ద్వారా కుంటలలో కలుస్తుంది. నాణ్యత లోపంతోనే మండలంలో ప్రధాన పైపులైను పలుమార్లు లీకేజ్ అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. లీకేజీ కారణంగా నీరు వృథాగా పోవడంతో చివరి గ్రామాలకు నీరు పూర్తిస్థాయిలో అందడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. గత కొన్ని రోజులుగా పైపులైన్ లీకేజీ అవుతుందని, సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ మౌనముద్రను వీడి పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తున్నారు. గ్రామాలలో సైతం పాక్షికంగానే నల్లా కలెక్షన్లు ఇచ్చారని, కాని అధికారులు మాత్రం మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు పూర్తిస్థాయిలో నల్లా కలెక్షన్లు ఇచ్చినట్లు లెక్కలు చూపించడం సోచనీయంగా మారింది. ఇకనైనా సంబంధిత అధికారులు మౌనముద్రను వీడి ప్రధాన పైప్‌లైన్ లీకేజ్‌కి మరమ్మత్తులు చేపట్టి, ప్రజలకు శుద్ధమైన నీరు అందించే విధంగా గ్రామాలలో చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-నర్సంపేట

పెండింగ్‌లోని స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్‌హౌస్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యార ప్రశాంత్ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడిచినా ఇప్పటి వరకు విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రైయివేటు జూనియర్, డిగ్రీ కళాశాలను మూసివేసే పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను విడుదల చేయక పోవడం వల్ల చదువుకు దూరమయ్యే పరిస్థితులు ఎదురయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరేండ్లుగా రూ.8300 కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పేరుకపోతే విద్యా ర్థులు ఏలా చదువు కోగలుగుతారని ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఫీజులు చెల్లించలేనిస్థితిలో ఉన్నారన్నారు. పది రోజుల క్రితం ప్రైయివేటు కళాశాలల యాజమాన్యం బంద్ చేశారని, అయినా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణ మన్నారు. మరో వైపు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాల, కళాశాలకు అద్దె చెల్లించకపోవడంతో యాజ మానులు తాళాలు వేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్కాలర్షిప్‌లు విడుదల చేయకుండా విద్యా వ్యవస్థను నాశనం చేస్తూ, మరో వైపు ఇంటిగ్రేటర్ స్కూళ్ల పేరుతో మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపుకుంటుందని దుయ్యబట్టారు. ఉన్న గురు కులాలలో సమస్యలు పరిష్కరించకుండా నూతన గురుకులాలకు శంకుస్థాపన చేయడం విడ్డూ రంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్, నాయకులు మల్లికార్జున్, కృష్ణకుమార్ కిషోర్ పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-రాయపర్తి

చదువుకోవాలని తండ్రి మందలించడంతో యువకుడు మనస్థాపంచెంది ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళితే స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన కథనం మేరకు.. మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన పోతుల విజయ-కొమురుమల్లు దంపతులకు ఇద్దరు కుమార్తెలు, మురళి అనే కుమారుడు(15) ఉన్నారు. మురళి హన్మకొండలోని ఓ ప్రైవేటు జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల దసరా పండుగ సెలవులకు ఇంటికి వచ్చి తిరిగి కాలేజీకి వెళ్లకపోవడంతో యువకుడి తండ్రి కాలేజీకి వెళ్లి చదువుకోవాలని మందలించాడు. శుక్రవారం కుటుంబ సభ్యులు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి రాగా తలుపులు పెట్టి ఉన్నాయి.. తలుపులు కొట్టినప్పటికీ ఎంతకు తీయకపోవడంతో ఇంటి పక్క వారు వచ్చి బలవంతంగా తలుపులు తీసి చూడగా మురళి విగతజీవిగా ఫ్యానుకు వేలాడుతున్నాడు. స్థానికులు వెంటనే మతుని కిందికి దించారు అని వివరించారు. మృతుని తల్లి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

మండలంలోని సన్నూరు బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతుల కొమురుమల్లు కుమారుడు మురళి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా విషయం తెలుసుకున్న రాష్ట్రం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విచ్చేసి మురళి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్, పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నాయిమ్, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సన్నూరు మాజీ సర్పంచ్ సారయ్య, పార్టీ యూత్ మండల ప్రధాన కార్యదర్శి గుబా అశోక్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షుడిగా బొట్ల పవన్

నవతెలంగాణ-నల్లబెల్లి

నల్లబెల్లి మండలంలోని ముచింపుల గ్రామానికి చెందిన బొట్ల పవన్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నర్సంపేట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమాల, సంక్షేమం, సామాజిక, భౌగోళిక, తెలంగాణ కోసం పని చేస్తానని డివిజన్ అధ్యక్షుడిగా ఎంపికైన బొట్ల పవన్ అన్నారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు, జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి ఇతర ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాళేశ్వరం నుండి విజయవాడకు ప్రత్యేక డీలక్స్ బస్సు ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం వయా హన్మకొండ, ఖమ్మం కోదాడ, విజయవాడ, గుంటూరు

పరకాల డిపో, డీలక్స్ సర్వీస్ శనివారం నుండి ప్రారంభించినట్టు పరకాల ఆర్టీసీ డిపో అధికారులు తెలిపారు. సమయ వేళలు ఉదయం 8-8:30 మళ్లీ తిరిగి ప్రయాణం 4:30-5 ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు

ధర్మ యుద్ధ మహాసభకు తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-రేగొండ

వరంగల్‌లో శనివారం జరగబోయే ధర్మ యుద్ధ మహాసభకు రేగొండ, గోరికొత్తపల్లి మండలాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రేగొండ, గోరుకొత్తపల్లి మండలాల అధ్యక్షులు చిలువేరు సంపత్, బట్టు శ్రీనివాస్, మాట్లాడారు. తరలి వెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ ఈర్ల సదానందం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్, గోరికొత్తపల్లి మండల గౌరవ అధ్యక్షులు జూపాక బాబురావు, కొత్తపెల్లి మండల అధికార ప్రతినిధి అల్లూరి సురేష్, మండల ఉపాధ్యక్షులు కోలేపాక శ్రీను, కాడపాక రమేష్, జూపాక శ్రీను మండల ప్రచార కార్యదర్శి ఈర్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి దైనంపల్లి వెంకన్న, సహయ కార్యదర్శి ఈర్ల సదానందం, సభ్యులు కేతపాక లింగయ్య ఈర్ల సురేష్, చిరంజీవి ఉన్నారు.

ఎల్‌ఓసీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపురం గ్రామంలో అంకుషాపూర్, జగ్గయ్యపేట గ్రామానికి చెందిన బండి అలేఖ్య, కౌడగాని భీమన్నకు శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రూ.1.6లక్షల ఎల్‌ఓసి చెక్కులను అందించారు. కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన బండి అలేఖ్య రూ.1.6 లక్షలు, మొగుళ్లపల్లి మండలం అంకు షాపూర్ గ్రామానికి కౌడగాని భీమన్నకు రూ.75 వేలు విలువైన ఎల్వోసిని . అందజేశారు.

రూ.2.50లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన నల్ల మహేందర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వైద్య ఖర్చుల కోసం సిఎం ఏప్ఆర్ ద్వారా ఒక్కొక్కరికి రూ.2.50 లక్షల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఈ చెక్కులను మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు.

ఎటీసీ ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ ప్రభుత్వం యువతలో శిక్షణ నైపుణ్యాలను, ఉపాధి అవకాశాలను పెంపొం దించుకోవడం కోసం ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఎటీసీ)ను అందరూ వినియోగించుకోవాలని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అన్నారు. కళాశాల ఎంటర్ ప్రీనరషిప్ డెవలప్‌మెంట్‌సెల్ (ఈడీసీ), ఏటూరునాగారం, ప్రభుత్వ ఐటిఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ కొత్తగా ప్రవేశపెట్టిన 6 కోర్సుల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. అనంతరం కళాశాల ఎంటర్ ప్రీనరషిప్ డెవలప్‌మెంట్‌సెల్ (ఈడీసీ) కన్వీనర్ డాక్టర్ బి. శిరీష మాట్లాడుతూ ములుగు జిల్లా యువత, విద్యార్థులకు ఈ ఆరు కోర్సులు ఒక వరమనిని దీనిని ఈప్రాంత యువత సద్వినియోగం చేసుకొని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఐటిఐ కళాశాల అధ్యాపకుడు వి. మొగిలి, ప్రిన్సిపాల్ ఎస్.జగన్ మోహన్ రెడ్డి కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్. కవిత, డాక్టర్ సీహెచ్.భాస్కర్, డి.రాధిక, డాక్టర్ కె.సరిత, డాక్టర్ పి.నాగమణి, డాక్టర్ పి.విజేత, డాక్టర్ పి.ఉదయశ్రీ, డాక్టర్ జె.శంకర్, ఆర్. తేజోలత, టి.శ్రీను, మహమ్మద్ మౌలానా, కె.అనిత పాల్గొన్నారు. 100 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జె.సోమన్న సమన్వయకర్తగా వ్యవహరించగా అకాడమిక్ కోఆర్డినేటర్ సీహెచ్.భాస్కర్ వందన సమర్పణ గావించారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎస్‌వీపీ సూర్య చంద్రకళ

నవతెలంగాణ-ములుగు



బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఎస్‌వీపీ సూర్య చంద్రకళ తెలి పారు. ములుగు న్యాయ సేవాధి .కార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ చైల్డ్ లేబర్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా పాలంపేటలో హరిత హోటల్ నిర్మిస్తున్న అసంఘటిత కార్మికులు, వలస కార్మికులు, భవన నిర్మాణ కార్మికులతో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎస్‌వీపీ సూర్య చంద్రకళ పాల్గొని మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర సూచనల మేరకు అక్టోబర్ 20 నుండి నవంబర్ 21 వరకూ పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ చైల్డ్ లేబర్ కాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, నేటి బాలలే రేపటి పౌరులని, లేబర్ కార్డు ప్రయోజనాలు, ఈ-శ్రమ్ కార్డు యొక్క ఉపయోగల గురించి వివరించారు . జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అందరికి న్యాయం అందించాలనే ఉద్దేశంతో టోల్ ఫ్రీ నెంబర్ 15100 పోస్టర్‌ను ఆవిష్కరించి ఉచిత న్యాయ సలహా కొరకు 15100 ఫోన్ చేయవచ్చని తెలిపారు. అలాగే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలని, ఉచిత న్యాయ సహాయం పొందడానికి క్రింద పేర్కొన్న వారు మహిళలు, పిల్లలు, షెడ్యూల్ కులాలు, తెగకు చెందిన వారు, మతి స్థిమితం లేని వారు అవిటి వారు, పరిశ్రామిక కార్మికులు, జాతీయ విపత్తు, వార్షిక ఆదాయం రూ.మూడు లక్షలకు మించని వ్యక్తులు కూడా ఉచిత న్యాయం కోసం అర్హులు అని వివరించారు. ఈకార్యక్రమంలో జె.సౌఖ్య, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి, వి.వినోద, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, బార్‌అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వినయ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ బి.శ్యామ్ ప్రసాద్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.సునీల్ కుమార్, సీనియర్ న్యాయవాది సీహెచ్.వేణుగోలాచారి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ , డీసీపీవో ఓంకార్, భవన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చాక ఎంతమంది మహిళలు కోటీశ్వరులైనారో లెక్కలు చెప్పాలి

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ-ములుగు



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంత మంది మహిళలను కోటీశ్వరులను చేశారో మంత్రి లెక్కలు చెప్పాలని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన, ఆచరణ కాని హామీలు ఇచ్చి, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను, ప్రాంతాలను, అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తూ అభివృద్ధి, సంక్షేమ రంగాలను విస్మరిస్తూ పాలనను గాలికి వదిలేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఏప్రాంతంలో చూసినా పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ బస్సులలో మాత్రమే అని మాట మార్చినారు కాని ఆర్టీసీ సంస్థలో సౌకర్యాలు మెరుగుపరచకుండా, కొత్త బస్సులు కొనుగోలు చేయకుండా, సిబ్బంది, బస్సుల భద్రత సైతం పరిగణంలోకి తీసుకోకుండా అనేక రకాలుగా ప్రయాణికులను ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులు ప్రయాణించాలంటే బస్సులలో సీట్లు దొరుకుతాయో లేదో అని ఆందోళనకు గురవుతున్నారన్నారు. కొత్త బస్సులు లేకనా బస్సులలో ప్రభుత్వ ఉద్యోగులు, కాలేజ్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు సైతం బస్సులు సమయానికి రాక వచ్చినా కనీసం నిలుచులేని పరిస్థితి ఆర్టీసీ బస్సులు నేడు తయారైందన్నారు.

పెట్టుబడి దారి విధానానికి ప్రత్యామ్నాయం మార్క్సిజం అంబేద్కర్ ఇజం పరిష్కారం

ఎంసీపీఐ(యూ) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి

నవతెలంగాణ-ములుగు

మానువాద ఫ్యూడల్ పెట్టుబడి దారి విధానానికి ప్రత్యామ్నాయం మార్క్సిజం, అంబేద్కర్ ఇజం పరిష్కారమని ఎంసీపీఐ(యూ)పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. ములుగు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా జంగిలి సుధాకర్ అధ్యక్షతన శనివారం సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎంసీపీఐ(యూ) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై మాట్లాడారు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎంసీపీఐ(యూ) పార్టీ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుం బాబాపురం, జిల్లా కమిటీ సభ్యులు జంగిలి సుధాకర్, సంఘని రాజన్న, మాదాసు ఆదిరెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, ముక్కాలా మల్లయ్య, రాస రాజన్న, బొమ్మిడి రాజమౌళి, కామ రవి, మాడిశెట్టి చిన్న మల్లయ్య, మధ్య వేగిన కొమురయ్య తదితర కామ్రేడ్‌లు పాల్గొన్నారు.



కొమరం భీమ్ వర్ధంతికి ఐటీడీఏ పీవోకు ఆహ్వానం

నవతెలంగాణ-తాడ్వాయి



కొమరం భీమ్ 84వ వర్ధంతి ఈనెల 30 వ తేదీన ఘనంగా మండల కేంద్రంలో నిర్వహించనున్న సందర్భంగా శనివారం తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోరగట్ల లక్ష్మణరావు, తుడుందెబ్బ నాయకులతో కలిసి తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ ఆధ్వ ర్యంలో ఏటూరు నాగారం ఐటీడీఏ పిఓ. చిత్ర మిశ్రాకు రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొమరం భీమ్ జల్ జంగిల్ జమీన్ కోసం ఆదివాసి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన, స్వయంపాలన అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమరం భీమ్ అని అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్, ఉపాధ్యక్షులు పాయింట్ కోటేశ్వరరావు, నాయకులు తాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వం వికాసం అభివృద్ధి చేసుకోవాలి



కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

మనిషికి మన వ్యక్తిత్వం వికాసం అభివృద్ధి(డెవలప్) చేసుకోవాలని తద్వారానే ఇలాంటి ట్రెనింగ్ అన్ని కూడా మీకు మోటివేషన్ గా ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. యూనెస్కో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్- 2024 టూరిజం క్లబ్ వాలంటీర్ క్యాంపు-2024 దిగ్విజయంగా శనివారం పూర్తిచేసుకుని వాలిడిక్టరీ ఫంక్షన్ చేశారు. వ్యాలిడిక్టరీ ఫంక్షన్ కి డిస్ట్రిక్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టిఎస్, రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ బీపీ ఆచార్య, కాకతీయ హెరిటేజ్ ముఖ్యఅతిథిగా ఈకార్యక్రమానికి హాజరయ్యారు. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ హైదరాబాద్ సర్కిల్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్-2024 కో-ఆర్డినేటర్ శ్రీధర్‌రావు, డిస్ట్రిక్ టూరిజం ఆఫీసర్ ఎం.శివాజీ కార్యక్రమంలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కన్జర్వేషన్ అసిస్టెంట్ మాడిపల్లి మల్లేశం అండ్ యువ టూరిజం క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ ములుగు స్టేజి ఇన్ అలంకరించారు. బీపీ ఆచార్య మాట్లాడుతూ ఈ12 రోజులలో వాలంటీర్స్ ఏం నేర్చుకున్నారు, ఏవిధమైన ట్రేనింగ్ తీసుకున్నారని ప్రతి ఒక్కరిని అడిగి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ట్రేనింగ్ అనేది మీకు ఒక ఐడియా జనరేట్ కావడానికి మిమ్మల్ని మోటివేట్ చేయడానికి ఉపయోగపడుతుంది కాని మనిషికి మన వ్యక్తిత్వం వికాసం డెవలప్ చేసుకోవాలి తద్వారానే ఇలాంటి ట్రేనింగ్‌అన్ని కూడా మీకు మోటివేషన్‌గా ఉపయోగపడతాయన్నారు. ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ సక్సెస్‌ఫుల్‌గా మూడోసారి వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ ప్రోగ్రాం పూర్తి చేసుకున్నారు. ఈసారి తెలంగాణ ప్రభుత్వం పర్యాటక శాఖ ప్రోత్సాహంతో యువ టూరిజం క్లబ్ వాలంటీర్ ప్రోగ్రాం కూడా 40 మంది స్టూడెంట్స్‌ను వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 40 మందిని మొత్తం 18 మెంబర్స్ కి ట్రేనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని సబ్జెక్టులలో వివిధ రకాలైన ప్రొఫెసర్లను పిలిచి ట్రేనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. యువ టూరిజం క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ కార్యక్రమం చివరలో అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ హైదరాబాద్‌లోని గవర్నమెంట్ సిటీ కాలేజ్ టూరిజం స్టూడెంట్స్, పింగిలి మహిళా డిగ్రీ కాలేజ్, పీజీ కాలేజీ నుండి హిస్టరీ చదువుతున్న విద్యార్థులు, కాకతీయ యూనివర్సిటీలో హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థినివిద్యార్థులు ములుగు డిగ్రీ కాలేజీలోని విద్యార్థిని విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కేరళ నుండి విద్యార్థిని విద్యార్థులు 18 మెంబర్స్ హాజరయ్యారు. వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ యువ టూరిజం క్లబ్స్ స్టూడెంట్స్‌ని పంపించిన ప్రిన్సిపాల్ కాలేజ్ మేనేజ్‌మెంట్స్ అందరికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమం అన్ని నడిపించిన పాండురంగారావుకి, కాకతీయ ట్రస్ట్‌కి తెలంగాణ టూరిజం సెక్రటరీకి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డికి ఈ ప్రోగ్రాం వెనుక పని చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎలక్ట్రానిక్ మీడియా, అరకిలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా, స్టాఫ్ తెలంగాణ టూరిజం స్టాఫ్‌కి ఎండోమెంట్ శాఖ సిబ్బందికి అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగులు బాధ్యతగా సమన్వయంతో పనిచేయాలి

సమీక్షా సమావేశంలో కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు



ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా, అంకితభావంతో, సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీవోలతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్‌ఛార్జ్ సంపత్ రావు, డీపీవో దేవ్‌రాజ్ లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యో గులుగా విధి నిర్వహణలో ఎన్నో మంచి పనులు చేసే అవకాశం ఉంటుందని దీన్ని సద్వినియోగం చేసుకొని మనసుకు సంతృప్తినిచ్చే విధంగా మనసు పెట్టి పనిచేయాలన్నారు. జిల్లాలోని 31 వసతి గృహాల్లో అత్యవసర మైన మూడు పనులను తక్షణమే నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను సూచించారు. మూడు రోజులలో పనులకు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ఎంతో డబ్బును వెచ్చిస్తుందని, వసతి గృహాలు, గురుకుల పాఠశాల పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల పర్యటనలో తప్పని సరిగా హాస్టల్స్, పాఠశాలలు తనిఖీ చేయాలని, పర్యటనల వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. గ్రామాల్లో నీటిని సకాలంలో సక్రమంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయడంపై మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో వాటర్ లికేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని కులాల సామజిక వర్గాలకు సంబందించిన ఆర్థిక పరమైన, సామజిక పరమైన, రాజకీయ పరమైన సమస్యల గురించి మండల కేంద్రంలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈసమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు



ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేర్చాలి

పౌరసరఫరాల మేనేజర్ బి.రాంపతి

పీపీసీ సెంటర్ ఇన్‌ఛార్జ్‌లు, బుక్‌కీపర్లు, ఆదర్శ రైతులకు శిక్షణ కార్యక్రమం..

నవతెలంగాణ -తాడ్వాయి

ఖరీఫ్ 2024-25 సీజన్‌లో ధాన్యం సేకరణ సమయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని, ధాన్యాన్ని వెంటనే జీయో టాకింగ్ చేసిన మిల్లులకు చేరవేయాలని పౌరసరఫరాల శాఖ అధికారి బి.రాంపతి అన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ రవీందర్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో ధాన్యం కొనుగోళ్లలో ఆచరించాల్సిన పద్ధతులపై తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల కు చెందిన ఐకేపీ, పీఏసీఎస్, జీసీసీ, ఎంఎసిఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, బుక్‌కీపర్‌లకు, ఆదర్శ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించేవారు రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలని, వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. తాగు నీటితో పాటు, ఇతర మౌళిక వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ఏ క్యూ ప్రమాణాలు పాటించడం, ఏవైనా అవకతవకలకు పాలు పెడితే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు కొనుగోలు వివరాలు, చెల్లింపులకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో ఏవిధంగా నమోదు చేయాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ధాన్యంలో తేమశాతం గుర్తించడం, దొడ్డు రకం సన్న ధాన్యం రకాలైన గుర్తించి నమోదు చేయాల్సిన విధానాలు, గ్రీయిన్ కాలిపర్, హస్కరిమూవర్ పరికరాల ద్వారా సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం ఏవిధంగా గుర్తించాలో పౌరసరఫరాల శాఖ అధికారులు వివరించారు. ఈకార్యక్రమంలో డీసీఎస్‌వో ఫైజల్ హుస్సేన్, డీసీఓ సర్దార్ సింగ్, జీసీసీ మేనేజర్ వాణి, గోవిందరావుపేట మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్‌రెడ్డి, ఎంఆర్ఐ డేగల సాంబయ్య, ఏఈఓలు రాజ్ కుమార్, దుర్గాప్రసాద్, జీవన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దాదా సింగ్, ఫయాజ్ రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు, బుక్ కీపర్లు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్

చైర్మన్ బానోతు రవిచందర్‌కు సన్మానం..

నవతెలంగాణ-ములుగు





ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులలోను, కావలసిన సదుపాయాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండల యువకులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి ఎలాంటి పుస్తకాలు కావాలి, వసతులు ఎలా ఉన్నాయి, కావాల్సిన అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి తెలిపిన పుస్తకాల వివరాలు సేకరించి వాటిని తొందరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.గ్రామ పంచాయితీ గ్రంథాల యానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాటు చేయవలసిన భవనాన్ని మంత్రి సీతక్కతో సంప్రదించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి చేపట్టిన బానోతు రవిచందర్‌కి శాలువా కప్పి సన్మానించి మొదటగా వెంకటపూర్ మండలానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపి మండల నాయకులు గ్రంథాలయానికి కావాల్సిన సదుపాయాలు తొందరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వెంకటాపూర్ మండల పార్టీ నాయకులు, ములుగు మండలం నాయకులు, ఎన్‌ఎస్‌యూ నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

50 కిలోల బియ్యం, రూ.3 వేలనగదు అందజేత..

నవతెలంగాణ-మంగపేట:

మండల కేంద్రంలో ఇటీవల మరణించిన గంపోనిగూడెంకు చెందిన కొమరం సౌజన్య కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు 50 కిలోల బియ్యాన్ని, రూ.మూడు వేల నగదును ఆర్థికసాయంగా అందించారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో శనివారం మృతురాలి ఇంటికి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమార్తె జస్మిత, కుమారుడు జస్వంత్ లకు తమ వంతు సాయంగా బియ్యం, నగదును అందజేశారు. అనంతరం జయరాం రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు అయ్యోరి యానయ్య, టీవీ హిదాయతుల్లా, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మహబూబ్‌ఖాన్ ముత్తినేని ఆదినారాయణ, పుణ్యం, ప్రశాంత్, నాగార్జున, పూనెం సూరయ్య, గాదె సమ్మయ్య, చాద మల్లయ్య, పూనం రాములు తదితరులు పాల్గొన్నారు.



కొమరం భీం వర్ధంతి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ..

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మొక్కల వెంకటేష్ అధ్యక్షతన కొమరం భీమ్ 84వ వర్ధంతి కరపత్రాన్ని ఆవిష్కరించారు. కొమరం భీమ్ వర్ధంతి ఈనెల 30న బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివాసి నేతలు, తుడుందెబ్బ నాయకులతో వెయ్యి మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి ఆత్మగౌరవం అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కొమరం భీమ్ అని అన్నారు. కొమరం భీం పోరాటంతోనే హక్కులు సాధించబడ్డాయన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని సాగిన ఉద్యమం వల్ల తెలంగాణ రాష్ట్రం సాధించిందని చెప్పారు. జల్ జంగల్ జమీన్ (భూమి అడవి నీరు) మాదే అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని తెలిపారు. మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించే 84వ వర్ధంతి వేడుకలకు ఆదివాసి మేధావులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థి సంఘం నేతలు ప్రజా సంఘాల నేతలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు



క్యాబినెట్ సమావేశంలో ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటన దగ్గర ఉండి చేయించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ శనివారం కృతజ్ఞతలు తెలిపారు.

పేదల గుడిసెలను కూల్చాడం బాధాకరం

బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఎర్రి గట్టమ్మ వద్ద పేద ప్రజలు గత ఆరు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న వారి గుడిసెలు శనివారం ఉదయం 5 గంటల సమయంలో జిల్లా అధికారులు పోలీస్‌లతో కలిసి గుడిసెలు కులగొట్టడం దారుణమని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు గుడిసెవాసులను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ గత ఎన్నికల్లో సీతక్క మా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే మీకు ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారలోకి వచ్చి మంత్రి పదవీ పొందిందే తప్ప ఈపేద ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడమే కాక అధికారం ఉంది కదా అని అధికారులను పంపి వాళ్ళ గుడిసెలను కులగొట్టించారన్నారు. పేద ప్రజలకు పట్టాలు ఇస్తానని చెప్పిన సీతక్క చొరవ తీసుకొని కుటుంబానికి గుంటన్నర చొప్పున పట్టా పాసు పుస్తకం ఇచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

గ్రామంలోని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే అది కేవలం పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులతోనే సాధ్యమని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో వారు చేస్తున్న సేవలను గుర్తించిన ఎస్సై వారిని గౌరవించి చీరలను అందించారు. పారిశుద్ధ్య కార్మికులను చిన్న చూపు చూడరాదని, సమాజంలో వారికి గౌరవ మర్యాదలు కూడా ప్రజలు ఇవ్వాలన్నారు. గ్రామంలో దుర్గంధం వ్యాపిస్తే అంటు రోగాలు, ఇతర రోగాలు వ్యాపిస్తాయని అలాంటిది కార్మికులు వారి ఆరోగ్యాలను ఫనంగా పెట్టి గ్రామ ప్రజలకు మేలు చేస్తున్నారని ఎస్సై తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్ట్ బాధాకరం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో తారక రామా కాలనీలో గత రాత్రి ఎమ్మార్పీఎస్ జాతీయ నేత నెమలి నర్సయ్య మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి రమేష్‌లను పోలీసులు హౌస్ రెస్ట్ అరెస్టు చేయడం చాలా బాధాకరమని అంబేద్కర్‌నగర్ గుడిసె వాసుల సంఘం కో-ఆర్డినేటర్ నాంపల్లి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో మీడియాతో నాగరాజు మాట్లాడుతూ ములుగు మండలం ఇంచర్ల గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 17లో ప్రభుత్వ భూమిలో గత ఎనిమిది సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని అన్ని కులాల్లో ఉన్న పేదలు జీవిస్తూ ఏలాంటి జీవనాధారం గూడు లేని పేదలు ఉంటుంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రతి ఇంటికి ప్రతి కుటుంబానికి ఇల్లు, ఇంటి స్థలం ఇస్తామని వాగ్దానం పలికిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గుడిసెలను కూలగొట్టి వెళ్లగొట్టాలని ప్రయత్నించడంలో భాగమే ముందస్తు అరెస్టు చేసి పస్రా పోలీస్‌స్టేషన్‌లో పెట్టడం జరిగిందన్నారు. పసర పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నేత నెమలి నర్సయ్య ను, మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి రమేష్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో అంబేద్కర్ నగర్ గుడిసెవాసుల కార్యాచరణలో భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే రేవంత్ సర్కార్‌తో యుద్ధమే

మాదిగల ధర్మయుద్ధ మహాసభకు బయలుదేరిన నాయకులు

నవతెలంగాణ-ములుగు

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఇచ్చిన మాటను తప్పి, ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కుట్రలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహాన్ని నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ, జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యామ్ బాబు మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గజ్జెల ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి కర్ణాకర్ మాదిగ, అధికార ప్రతినిధి గజ్జెల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరాల బలరాంమాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల సాంబశివరావు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి రవీందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు విద్యార్థులు, నిరుద్యోగులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలి

మాల జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్

నవతెలంగాణ-కురవి

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం ఈనెల 25న భద్రాచలంలో ప్రారంభమైన మాలల మహా పాదయాత్రకు మాల జర్నలిస్టులు మద్దతు ఇవ్వాలని తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్ పిలుపునిచ్చారు. మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాల మహానాడు చేపట్టిన పాదయాత్రకు మాల జర్నలిస్టులు మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు జరుగు పాదయాత్ర నవంబర్ 2న ఎడ్జెర్ల, కురవి, మహబూబాబాద్‌లో జరుగు పాదయాత్రకు మాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈసమావేశంలో తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్, తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ కురవి మండల అధ్యక్షులు గండమాల రోశయ్య, కార్యదర్శి కమటం నాగేశ్వరరావు, మాల మహానాడు జిల్లా నాయకులు కలుగుర నాగరాజు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీలోని కార్మికులకు 5 నుండి 7 నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూరు మండల గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అయన ప్రసంగించారు. ప్రతి నెలా 1వ తేదీన తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ వేతనాలు ఇస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు సుమారు 5 నెలలుగా వేతనాలు అందడం లేదని ఈవిషయం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 15 వేల గ్రామపంచాయతీలలో 60 వేల మంది కార్మికు లు పని చేస్తున్నారని వారికి కనీస వేతనం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయి పడ్డ వేతనాలను విడుదల చేయకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల నూతన కమిటీని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా గుడాల సోమనర్సయ్య, ఉపాధ్యక్షులుగా తంగళ్ళపల్లి యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎర్రబోయిన బుచ్చి లింగం, సహాయ కార్యదర్శిగా పగిడిపల ప్రమోద్, కోశాధికారిగా తండ లింగమూర్తి, కార్యవర్గ సభ్యులుగా బందు రాము, కేలోతు యాకయ్య, గుండెల్లి సోమయ్య, జాటోతు సురేష్, యాదగిరి, విష్ణు, వంశీ, దేవేందర్‌లు ఎన్నికయ్యారు.

అశోక్ మృతి కుటుంబానికి తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజోద్దీన్



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ(బంగ్లా) మునిసిపాలిటీ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన బెజవాడ అశోక్ అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగిందని అయన మృతి వారి కుటుంబానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్ అన్నారు. శనివారం వారి స్వగృహం గూడెపూడిలో అశోక్ పార్థివ దేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి , మరిపెడ మున్సిపాలిటీ మైనార్టీ సీనియర్ నాయకులు అఫ్జల్, మైనార్టీ నాయకులు సయ్యద్‌సర్వర్, రవి, లింగన్న, అచ్చ శ్రీను, షేక్.ఫకీరోద్దీన్, కె.కృష్ణ, జి.నర్సిరెడ్డి, రాజేందర్, ఆర్.రామచంద్రు, పి.రమేష్, ఉత్తేజ్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల హక్కులను కాపాడుతాం

నవతెలంగాణ-తొర్రూరు



విద్యుత్ కార్మికుల హక్కుల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఐఎన్‌టీయూటీఎస్ ఈఈ-327 డివిజన్ అధ్యక్షులు ఎస్‌కే పాషా, ప్రధాన కార్యదర్శి కె.వీర సోములు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఐఎన్‌టీయూసీ(టీఎస్ ఈఈ-327) యూనియన్ వార్షికోత్సవం నిర్వహించారు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్‌టీయూసీ ఉంటుందన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్‌మ్యాన్డ్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు అండగా నిలుస్తుందన్నారు. వారికి నైపుణ్యం ఆధారంగా వేతనాలు మంజూరు చేయించడంలో సంఘం పాత్ర ఎనలేనిదన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికై సంస్థ ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ కార్మికుల సంక్షేమమే ఎజెండాగా టీస్ ఈఈ-327 పనిచేస్తుందన్నారు. ఐఎన్‌టీయూసీ సంఘ అధ్యక్షులు సంజీవరెడ్డి నాయకత్వంలో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపులేటి మధు, నాయకులు యాకూబ్, ధరావత్ సికిందర్, నాగరాజు, సునీల్, రవికుమార్, బోజాలు, నరసయ్య జహంగీర్, ఖాజాబీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు

ముత్తయ్య కుటుంబానికి అండగా ఉంటాం

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ సభ్యుడు రాపోలు ముత్తయ్య కుటుంబానికి అండగా ఉంటామని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ముత్తయ్యను శనివారం సీపీఐ (ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వారి స్వగ్రామమైన గుమ్మడవెల్లి గ్రామంలో కలిసి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మహమ్మద్ యాకుబ్, పట్టణ కార్యదర్శి కె.యాకయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర, తొర్రూరు, తొర్రూరు పట్టణంలోని అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 60 మంది బాధితులకు మంజూరైన రూ.18 లక్షల 14 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఆకర్షణ పథకాలను రూపకల్పన చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, బంగారు తెలంగాణ నిర్మాణ సాధన కోసం ముందుకు సాగుతున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే యశస్వినీఝాన్సీ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్సాటి గజానంద్, నాయకులు తూనం శ్రావణ్ కుమార్, భిక్షంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుండాల మురళీధర్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మరిపెడ

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. శనివారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ ఆధ్వర్యంలో మద్యం, మాదక ద్రవ్యాల నిషేధ అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో గంజాయి బూతం జడలు విప్పుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోందని మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాప కింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరించిందన్నారు .మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారని వారంతా టీబీ, క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులతో మంచం పడుతున్నట్లు రిపోర్ట్ అందుతుందన్నారు. మత్తు పదార్థాలు సరదా కోసం అలవాటు చేసుకొని వాటికి బానిసలై అతిచిన్న వయసులోనే వృద్ధులుగా కనిపించేవారు కొందరుంటే, ఇంకొంత మంది జీవశ్చవంలా కాలం గడుపుతున్నారనానరు. ముప్పై సంవత్సరాల క్రితం యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లడం అరుదుగా ఉండేది. కాని నేడు మత్తుపదార్థాలు సేవించే వారిలో ఎక్కువగా 15-50 సంవత్సరాల్లోపు వారు ఉండటం విచారకరమన్నారు. ప్రతీ విద్యార్థికి అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు చిన్నతనం నుంచి చెప్పాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, ఇంచార్జి డి పి హెచ్ ఎన్ మంగమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ సోములు, అనిత,స్టాఫ్ నర్స్ సుజాత, స్వర్ణ, ఏఎన్ఎం లు హరిశ, తదితరులు పాల్గొన్నారు.





పత్తి చేనులో ప్రదర్శన..

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో శనివారం రాశి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు రైతు మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ పంట చేనులో రాశి స్విఫ్ట్ అనే అనే పత్తి రకం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఇందులో రైతు యొక్క అభిప్రాయం ప్రకారం అధిక వర్షాలు తట్టుకొని అధిక పూత కాయలు నిలుపుకొని, రసం పీల్చే పురుగులను తట్టుకొని, ఇప్పటివరకు ఎకరానికి 12 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, ఇంకనూ చెట్టుకు కాయలు ఉన్నాయి. పత్తి తీయడం చాలా సులభంగా వస్తున్నదని చెప్పారు. మరొక మూడు క్వింటాళ్ల పత్తి రావచ్చని రైతు చెపుతున్నాడు. ఈ క్షేత్ర ప్రదర్శనలో చుట్టుపక్కల గ్రామాల రైతులు 150 మంది సందర్శించారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తెలంగాణ ఆగ్రోస్ డీలర్లు అలాగే కంపెనీ సిబ్బంది బండారి శ్రీనివాస్, బొల్లు సంతోష్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి నాయకుల ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూగులోతు చక్రు మృతి చెందగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు కుందూరు శోభన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కట్ల భవానివిష్ణు,ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు సూర్యనారాయణ, చిన్న ఎల్లాపురం ఎంపీటీసీ బోడ కవితా భాస్కర్, చిన్నఎల్లాపురం మాజీ సర్పంచ్ జరుపుల ఈర్యనాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు థాటిరెడ్డి రాఘవరెడ్డి, నానబాల సాయిలు, ఎర్రబోతుల యాదగిరి, కట్ల వెంకట్‌రెడ్డి, గంధం వెంకన్న, గుగులోతు రమేష్, పిట్టల శ్రీనివాస్, నానబాల కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు





నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ కూరగాయల మార్కెట్ సమీపంలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఇప్పటి వరకు పూర్తి చేసిన పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని నిర్మిత ప్లాన్ ను పరిశీలించి ఇంకా ఎంత శాతం పనులు పూర్తి కావాలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల, ఈఈ శ్రీనివాస్, డిఈ రాజ్ కుమార్, పండ్ల వ్యాపారుల సంఘం అధ్యక్షులు వెల్డి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి చెన్న మల్లు, కోశాధికారి వెల్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండోకు ఎంపికైన పున్నెపర్తి సింధు

నవతెలంగాణ-మరిపెడ



ఈనెల 25వ తేదీన వరంగల్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి తైక్వాండో అండర్-14 పోటీల్లో మహబూబాబాద్ జిల్లాలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన పున్నెపుర్తి సింధు ఎల్లంపేట జడ్పీఎస్ఎస్ నందు 9వ తరగతి చదువుతున్నదని, తైక్వాండో ఎస్‌జీఎఫ్ అండర్-14 పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించి ఈనెల 26, 27, 28 తేదీల్లో వికారాబాద్ జిల్లాలోని తేజ ఫంక్షన్ హాల్ నందు జరగబోవు ఎస్‌జీఎఫ్-14 రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొంటున్నందుకు సిద్ధమవుతున్న విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాస్కర్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు, ఉపాధ్యాయునిఉపాధ్యాయులు, క్రీడాకారులు సింధును అభినందించారు. తైక్వాండోలో సింధు రాణించడానికి శిక్షణను ఇచ్చిన టైక్వాండో కోచ్ కల్లేపల్లి రమేష్‌ని అభినందించారు. సింధు గత సంవత్సరం సెల్ఫ్ డిఫెన్స్ ట్రేనింగ్ ద్వారా రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు సెలెక్ట్ అవ్వడం ఎంతో గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు, ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఇద్దరు విద్యార్థులు

నవతెలంగాణ-గార్ల:



ఉమ్మడి వరంగల్ జిల్లాలో శుక్రవారం జరిగిన పురుషుల అండర్-19 బాస్కెట్ బాల్ క్రీడలలో జిల్లా నుండి ఇద్దరు క్రీడకారులు రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు మండల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి చెందిన క్రీడాకారులు ఉప్పర ధనుష్ సిద్ధార్థ, కొమిరే రామ్ చరణ్ లు ఎంపిక కాగా వీరిని ఎస్సై జీనత్ కుమార్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, అసోసియేషన్ చైర్మన్ వి.రామన్న, వైస్‌చైర్మన్ నరసింహారావు, అధ్యక్షులు చలమల నటేష్, కార్యదర్శి జయశంకర్, సభ్యులు ప్రశాంత్, రాము, శేఖర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ఉమేష్ ,ఆసీస్ జైన్, పవన్ సుమంత్, ఇజాస్, నాగరాజు, మహేష్, రాజశేఖర్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



317 జీవో కమిషన్ నివేదికను బహిర్గత పరచాలి: టీపీటీఎఫ్

నవతెలంగాణ-కొత్తగూడ

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల భౌతిక వసతులకు సంబంధించి ఉపాధ్యాయుల సమస్యల సేకరణలో భాగంగా పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్.317 కమిషన్ నివేదికను బహిర్గతపరిచి, సాధ్యసాధ్యాలను ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, నష్టపోయిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీ ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఇటీవల నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కంకణబద్ధులై, నిస్వార్థంగా పనిచేస్తూ విద్యార్థిని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లెల సాంబయ్య , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగల రమేష్, మేడ నరసింహారావు, సబ్ కమిటీ సభ్యులు హెల్డి యాదగిరి, లూనావత్ రవి, కొప్పుల రేణిశ్వర్, గుగ్గల సూర్యనారాయణ, మహబూబాబాద్ సబ్ కమిటీ సభ్యులు సోమ రవి తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభకు ఆర్థికంగా సహకరించాలి



నవతెలంగాణ- కొత్తగూడ

భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన గోదావరి లోయ సాయుధ ప్రతిఘటన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల స్మారక బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ గంగారం గూడూరు సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల కోసం ప్రతిఘటన సాయుధ పోరాటాన్ని నిర్మించి ప్రజలకు పోడు భూములను పంచి పెట్టి, ఆదివాసి గిరిజన పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల కోసం అసమాన త్యాగాలు చేసి ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలకు పునరంకితమవుతూ నవంబర్ 7న పాకాల కొత్తగూడం మండల కేంద్రంలో జరుగు కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభకు వర్తక వాణిజ్య వ్యాపార యాజమాన్యాలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఉద్యమ శ్రేయోభిలాషులు ఆర్థికంగా కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో, యుగంధర్, పసునూరి రాజమల్లు, పిట్టల దేవేందర్, మంగన్న, రాసమల్ల శ్రీను, ఈసం రామస్వామి, రామ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం సభ్యుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని అభ్యుదయ కూరగాయలు, పండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘ సభ్యుడు నర్సింగ్ రాజలింగం గుండెపోటుతో మృతి చెందారు. ఆకుటుంబానికి అభ్యుదయ రైతు సంఘం నుండి రూ.పదివేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పోలపల్లి చెన్నారెడ్డి, కార్యదర్శి శాగంటి శ్రీనివాస్, కోశాధికారి ఎలగలబోయిన అనిల్ కుమార్ , కమటం స్వామి (ఎల్‌ఐసి) డైరెక్టర్‌లు గంట రామ్మోహన్‌రెడ్డి, బొడ్డు భిక్షం, బొగ్గుల యాదాద్రి ఆకుల సుధాకర్, కొల్లూరి శ్రీనివాస్, యాకూబ్ రెడ్డి, ఎలుక రామ్‌రెడ్డి, కంచ గౌరయ్య, శాగంటి వెంకన్న, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ..

నవతెలంగాణ-గూడూరు

పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో పోలీసుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ బాబురావు, ఎస్సై గిరిధర్‌రెడ్డిలు ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

